# కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

బుధవారం 28 ఫిబ్రవరి 2024 | 12పేజీలు


## మద్దుల చెరువుకు కొత్త కళ

- సూర్య కథనానికి స్పందన

సూర్య, కోరుట్ల టౌన్

సూర్య ఎఫెక్ట్



(వివరాలు 2లో)

## కరీంనగర్‌లో కాంగ్రెస్ ఓడిపోతే రాజకీయ సన్యాసానికి సిద్ధమా...?

- నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా...
- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బండి సంజయ్ కుమార్ సవాల్
- రాముడిని కించపరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- ప్రజాహిత యాత్రను అడ్డుకోవాలనుకుంటే ఖబడ్దార్
- రెండో రోజు కొనసాగిన ప్రజాహిత యాత్ర



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లో నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా. రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటా. కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే.. నువ్వు మంత్రి పదవికి రాజీనామా చేసి శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకునేందుకు సిద్ధమా దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి" అంటూ బండి సంజయ్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాల్ విసిరారు. ప్రజాహిత యాత్రలో భాగంగా రెండవ రోజు హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం బొమ్మనపల్లిలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాహిత యాత్రకు అడగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ అరాచకాలు సృష్టించేందుకు యత్నిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు (మిగతా 2లో)

## నియామకమే చట్ట విరుద్ధం

- ప్రమోషన్లకు ప్రయత్నాలు
- సిరిసిల్ల సెస్ మరో బాగోతం
- కోర్టులో కేసు ఉండగా ప్రమోషన్లకు ప్రయత్నాలు
- సంస్థ ప్రతిష్ట మసకబారిస్తున్న పాలకవర్గాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

అవినీతి ఆరోపణలతో అట్టుడుకుతున్న సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ సెస్ లో మరో కొత్త బాగోతానికి తెరలేసినట్టు తెలుస్తోంది. ఉద్యోగుల నియామకమే చట్ట విరుద్ధమని కోర్టులో కేసు నడుస్తుండగానే ప్రమోషన్లను ఇచ్చేందుకు రంగం సిద్ధమైనట్టు సమాచారం. ఉద్యోగుల నుండి పెద్ద మొత్తంలో మామూళ్లు తీసుకొని ప్రమోషన్లను కల్పించేందుకు అధికారులు, పాలకవర్గం సిద్ధమైనట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే వందల కోట్ల నష్టాలలో కోరుకుపోయి మనుగడనే ప్రశ్నార్థకంగా మారుతున్న సెస్ సంస్థలో ప్రమోషన్ల పై జరుగుతున్న చర్చ కొత్త వివాదానికి తెరలేపుతోంది. సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థలో విలేజ్ (మిగతా 2లో)



## నేటి నుండి ఇంటర్ పరీక్షలు

- అమలులో నిమిషం నిబంధన
- జిల్లా వ్యాప్తంగా 24 పరీక్ష కేంద్రాలు
- హాజరుకానున్న 11,104 మంది విద్యార్థులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నేటి నుండి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 28 నుండి మార్చి 16 వరకు పరీక్షలు జరుగనున్నాయి. పరీక్షల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించేది లేదని అధికారులు తెలిపారు. విద్యార్థులు 8:30 నిమిషాలకు వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదటి (మిగతా 2లో)



## పదవి అనుచరులకా.. కార్యకర్తలకా..?

- క్యాడర్ లేని లీడర్‌కు పదవిపై పెదవి విరుపు
- జరిగిన తప్పిదం గుర్తు చేస్తున్న సీనియర్‌లు
- కాంగ్రెస్ మాటల దాడిని తట్టుకునేదెవరు
- సొంత కార్యక్రమాలు నిర్వహించే సత్తా ఎవరికి
- బీఆర్ఎస్ నూతన కమిటీపై మల్ల గుల్లాలు




**సూర్య, ఎల్లారెడ్డిపేట**

బీఆర్ఎస్ ఎల్లారెడ్డిపేట మండల కమిటీ, పట్టణ కమిటీ, గ్రామ కమిటీలు ఎంపిక బీఆర్ఎస్ నాయకత్వానికి సవాలుగా మారింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు పార్టీ కార్యక్రమాలను తూతూ మంత్రంగా నిర్వహించిన పార్టీలో పట్టించుకునే వారు లేరు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను బలంగా తీసుకెళ్లేందుకు సైనికుల్లా పనిచేస్తున్న తరుణంలో (మిగతా 2లో)



# కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే రాజకీయ సన్యాసానికి సిద్ధమా?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సవాల్ విసిరారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నేను ఏం చేశానో ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లోకి వెళుతున్నా. కేంద్రం ఎన్ని నిధులిచ్చిందో, మోదీ ఏం చేశారో చెబుతున్నా రాముడు అయోధ్యలో పుట్టారనడానికి ఆధారాలేమిటని కించపర్చే వారిని ప్రశ్నిస్తూ జనంలోకి వెళుతున్నా. మీకు దమ్ముంటే ఇదే మీ విధానాలతో, మీ నినాదాలతో ఎన్నికల్లోకి వెళ్లండి. 6 గ్యారంటీలను అమలు చేయడం చేతగాక ప్రశాంతంగా ప్రజాహిత యాత్ర చేస్తుంటే కాంగ్రెస్ మూకలను పంపి విధ్వంసం సృష్టించాలనుకుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని పొన్నం ప్రభాకర్‌ను హెచ్చరించారు. గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పొన్నం ప్రభాకర్ ఆయనను తీవ్రంగా వ్యతిరేకించారని... ఇప్పుడు కూడా ఇలాంటి విధ్వంసాలకు పాల్పడుతూ అరాచకాలు సృష్టిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తేలా చూస్తున్నారని మండిపడ్డారు. రేవంతన్నా... పొన్నం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజాహిత యాత్రను ప్రశాంతంగా కొనసాగిస్తున్నాం. మేం చేసిన



అభివృద్ధి, మోదీ ప్రభుత్వం చేసిన పనులను, కేంద్రం ఈ నియోజకవర్గానికి వెచ్చించిన నిధులను వివరిస్తూ ప్రజాహిత యాత్రను కొనసాగిస్తున్నాం. కానీ ఇక్కడున్న మంత్రి ప్రతిసారి హల్ చల్ చేయాలని చూస్తున్నడు. ప్రతిదాంట్లో ఇన్ వాల్వ్ అవుతున్నడు. నాకో డౌటొస్తుంది. గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయనను వ్యతిరేకించారు. ఇప్పుడు సీఎంగా ఉన్నందున ప్రజలను రెచ్చగొడుతూ ఇట్లాంటి పనులు చేస్తున్నడేమో అనుమానం వస్తోంది. రేవంతన్నా జాగ్రత్తగా ఉండు అని అన్నారు.నేనేమన్నా రాముడు అయోధ్యలో పుట్టారనడానికి ఆధారాలేందని అడిగే వాళ్లను అడిగిన రాముడు అయోధ్యలోనే పుట్టారని చరిత్ర చెబుతోంది. సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయినా ఆధారాల్లేందని వితండ వాదం చేస్తున్న వాళ్లను నేనడుగుతున్న మీరు మీ అమ్మకే పుట్టారనడానికి ఆధారాలేంది? అట్లాగే నేను కూడా మా అమ్మకే పుట్టాననడానికి ఆధారాలేంది? అక్కడున్న నర్స్, డాక్టర్లు చెబితేనే కదా తెలిసేది...? నేను నిన్న కూడా అదే చెప్పిన.. అందులో తప్పేముంది? బరాబర్ మళ్లీ అంటా... అయినా మీరు మా రాముడిని కించపరిస్తే మేం ఎందుకు భరించాలి? ఎవరైతే రాముడి జన్మస్థలాన్ని, పుట్టుకను ప్రశ్నించే వాళ్లను చెప్పుతో కొట్టండి... అంతే తప్ప మమ్ముల్ని డిస్ట్రబ్ చేయాలనుకుంటే ఎట్లా? రాముడిని కించపర్చినందుకు, అయోధ్య అక్షింతలను కించపర్చినందుకు మిమ్ముల్ని జనం ఛీత్కరించుకుంటున్నారు... అయినా మీరు మారకపోతే మీకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.కొత్తగా మంత్రి అయినవ్... అని ఊరుకుంటున్న. మనోడే కదా? అని భరిస్తున్నా... కానీ మా సహనాన్ని చేతగానితనంగా భావిస్తే ఊరుకుంటామా? మా రాముడిని, దేవుడిని కించపరిస్తే భరించాలా? అని అన్నారు.

# నియామకమే చట్ట విరుద్ధం

*(మొదటి పేజి తరువాయి)*

ఎలక్ట్రిక్ వర్కర్లుగా పనిచేస్తున్న 149 మందిని అసిస్టెంట్ హెల్పర్లుగా ప్రమోషన్ ఇస్తూ 2018 వ సంవత్స రంలో అప్పటి పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ గద్దల రమేష్ అనే వ్యక్తి హైకోర్టులో కేసు వేశారు. సహకార చట్టం 116 సి ప్రకారం సహకార శాఖ అధికారుల నుండి అనుమతి తీసుకోకుం డానే 149 మందికి అసిస్టెంట్ హెల్పర్లుగా ప్రమోషన్ కల్పిస్తూ చట్ట వ్యతిరేకంగా సెస్ మేనేజింగ్ డైరెక్టర్ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. వీరి నియామకాన్ని వెంటనే రద్దు చేయాలని తన పిటిషన్ లో అభ్యర్థించారు. మరోవైపు అప్పటి జిల్లా సహకార అధికారి మహమ్మద్ అలీ కూడా 149 మంది విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ ను అసిస్టెంట్ హెల్పర్లుగా ప్రమోట్ చేయడం సహకార చట్టం 116 సి ప్రకారం చెల్లదని నివేదిక కూడా సమర్పించారు. అయితే ఒకవైపు ఈ నియామకాలపై కోర్టులో కేసు నడుస్తుండగానే వీరందరికీ మరోసారి హెల్పర్స్ గా ప్రమోషన్లు కల్పించేందుకు పాలకవర్గం రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. నియామకాలే చట్ట విరుద్ధం అంటూ కోర్టులో కేసు ఉండగా ప్రమోషన్లు కల్పించేందుకు పాలకవర్గం రంగం సిద్ధం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చట్టాలను పాటిం చకుండా ఇష్టరాజ్యంగా నిర్ణయాలు తీసుకుంటూ సెస్ సంస్థను నిండా ముంచేందుకే పాలకవర్గాలు ప్రయత్నిస్తు న్నాయి అన్నది ప్రస్తుతం ప్రధానంగా వినిపిస్తున్న ఆరోపణ. నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగిన వారికి ప్రమోషన్లు ఇచ్చేందుకు పెద్ద సంఖ్యలో ఆమ్యామ్యాలు చేతులు మారుతున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ సేస్ సంస్థలో అవకతవకలను నిర్ధారిస్తూ విద్యుత్ బోర్డులో కలపాల్సి ందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో అవినీతికి అడ్డుకట్ట వేసి ఆదాయాన్ని పెంపొందించుకొని సంస్థను కాపాడేందుకు పాలకవర్గాలు ప్రయత్నించాల్సి ఉండగా వివాదాస్పద నిర్ణయాలు తీసుకునేందుకు పాలకవర్గాలు సిద్ధమవడం విశేషం. ఇప్పటికైనా సహకార శాఖ అధికారులు స్పందించి సంస్థలో జరుగుతున్న భాగోతాలపై విచారణ జరిపించి సెస్ సంస్థను కాపాడాలని పలువురు కోరుతున్నారు. వెంటనే రద్దు చేయాలని తన పిటిషన్‌లో అభ్యర్థించారు. మరోవైపు అప్పటి జిల్లా సహకార అధికారి మహమ్మద్ అలీ కూడా 149 మంది విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ ను అసిస్టెంట్



హెల్పర్లుగా ప్రమోట్ చేయడం సహకార చట్టం 116 సి ప్రకారం చెల్లదని నివేదిక కూడా సమర్పించారు. అయితే ఒకవైపు ఈ నియామకాలపై కోర్టులో కేసు నడుస్తుండగానే వీరందరికీ మరోసారి హెల్పర్స్ గా ప్రమోషన్లు కల్పించేందుకు పాలకవర్గం రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. నియామకాలే చట్ట విరుద్ధం అంటూ కోర్టులో కేసు ఉండగా ప్రమోషన్లు కల్పించేందుకు పాలకవర్గం రంగం సిద్ధం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చట్టాలను పాటించకుండా ఇష్టరాజ్యంగా నిర్ణయా లు తీసుకుంటూ సెస్ సంస్థను నిండా ముంచేందుకే పాలకవర్గాలు ప్రయత్నిస్తున్నాయి అన్నది ప్రస్తుతం ప్రధానంగా వినిపిస్తున్న ఆరోపణ. నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగిన వారికి ప్రమోషన్లు ఇచ్చేందుకు పెద్ద సంఖ్యలో ఆమ్యామ్యాలు చేతులు మారుతున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ సేస్ సంస్థలో అవకతవకలను నిర్ధారిస్తూ విద్యుత్ బోర్డులో కలపాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో అవినీతికి అడ్డుకట్ట వేసి ఆదాయాన్ని పెంపొందించుకొని సంస్థను కాపాడేందుకు పాలకవర్గాలు ప్రయత్నించాల్సి ఉండగా వివాదాస్పద నిర్ణయాలు తీసుకునేందుకు పాలకవర్గాలు సిద్ధమవడం విశేషం. ఇప్పటికైనా సహకార శాఖ అధికారులు స్పందించి సంస్థలో జరుగుతున్న భాగోతాలపై విచారణ జరిపించి సెస్ సంస్థను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# పదవి అనుచరులకా... కార్యకర్తలకా..?

*(మొదటి పేజి తరువాయి)*

పనిచేస్తున్న తరుణంలో వారికి అధికారుల సంపూర్ణ సహకారం కూడా అందించేందుకు ప్రభుత్వ ఆదేశాలు ఉన్నట్లు సమాచారం. ఇదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో వైఫల్యాలను ఎండగట్టే విషయ పరిజ్ఞానం ఉన్న నాయకుడు ఎవరనే చర్చ ఎల్లారెడ్డిపేట బీఆర్ఎస్ కార్యకర్తల్లో మొదలయ్యింది. గత కొంత కాలంగా బిఆర్ఎస్ ముఖ్యమైన నాయకులు ఎవరికి వారు తమ అనుచరులను ఏర్పాటు చేసుకొని తమ కార్యక్రమాలు అనుచరుల ద్వారా సోషల్ మీడియాలో పోస్టులు చేయిస్తూ సంతృప్తిని పొందినట్లు సీనియర్లు భావిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీని విమర్శించినప్పటికి అప్పుడున్న నాయకులు పట్టించుకోకపోవడం, పట్టించుకున్న వారిని పరోక్షంగా విమర్శించడంతో కార్యకర్తలు కూడా తమకేందుకులే అని మిన్నకుండి చివరకు ప్రతి పక్షలను ఎదుర్కొనే ధీటైన కార్యకర్తలు లేని పరిస్థితి ఎదురైందని సీనియర్ కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు.

**సగటు కార్యకర్తల మనసులో ఏముంది......**

ఉద్యమ సమయం నుంచి పార్టీని నమ్ముకుని ఆర్థికంగా, రాజకీయంగా ఏ అవకాశం లేకున్నా పార్టీ బతకాలన్న సగటు కార్యకర్తలు మెల్ల మెల్లగా స్పందిస్తున్నారు. పార్టీకి ప్రస్తుతం ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టే ధీటైన నాయకుడు కావాలని అనుకుంటున్నారు. కానీ ప్రస్తు తం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గతంలో జరిగిన తప్పును మరోసారి జరగకుండా కార్యకర్తలను సమీకరించుకొని కార్యక్రమాలను ఏర్పాటు చేసుకునే నాయకుడు కావాలని చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ తప్పిదాలను ఎత్తిచూపుతో దూసుకుపోతున్న కార్యకర్తల మాటల దాడిని తట్టుకునే సమర్థవంతమైన నాయకుడు ఎవరనేది సీనియర్ కార్యకర్తల మనసులో ఆలోచన మొదలయ్యింది. సమర్థుడైన కార్యకర్తకు పట్టణ అధ్యక్షుడి బాధ్యత అప్పగించినప్పుడే పార్టీకి మంచి రోజులు ఉంటాయని అంతేగాని కార్యకర్తలకు ఇవ్వకుండా అనుచరులకిస్తే మళ్లీ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని సీనియర్ కార్యకర్తలు చర్చించుకుంటు న్నట్లు సమాచారం. పట్టణ అధ్యక్షుడు పదవి అనుచరు లకిస్తారా, సామాజిక సమీకార ణాలు చూస్తారా, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే సమర్థులకిస్తారా, సీనియర్లకు ఇస్తారా వేచి చూడాలి. ఇప్పటికైతే పట్టణాధ్యక్షుడి కోసం ఎడ్ల సందీప్, ఎనగందుల నర్సయ్య, చందనం శివరామకృష్ణ ,నేవూరి శ్రీనివాస్ రెడ్డి, గంట బాలగౌడ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరే కాకుండా ఇంకా ఎవరైనా ఉన్నారా అనేది తేలాల్సి ఉన్నది.

# మద్దుల చెరువుకు కొత్త కళ

**సూర్య, కోరుట్ల టౌన్**

సమస్యల వలయంగా మద్దెల చెరువు శీర్షికతో సోమవారం సూర్య ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు సిబ్బంది గుర్రపు డెక్కతో అపరిశుభ్రంగా మారిన మద్దుల చెరువును పూర్తిగా శుభ్రం చేశారు. గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించారు. దీంతో మద్దుల చెరువు కొత్త కళను సంతరించుకుంది. అయితే ఇలాగే ఎప్పటికప్పుడు శుభ్రతా చర్యలు కొనసాగిస్తూ, చెరువు ప్రాంతంలో పోకిరీలు, మందుబాబులు లేకుండా రక్షణ కల్పించి ఈ ప్రాంతాన్ని ప్రజలందరికీ సురక్షితమైన ఆహ్లాద ప్రదేశంగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

# అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి

**- పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సెక్టర్ ఆఫీసర్స్ అప్రమ త్తంగా విధులు నిర్వర్తించా లని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళ వారం కలెక్టర్ ఆడిటోరియంలో ఎన్నికల విధులు నిర్వర్తించే సెక్టార్ ఆఫీసర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో కిందిస్థాయి సిబ్బం దితో కలిసి చక్కగా పని చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం పనిచేయా లని, ఎవరు కూడా నిర్లక్ష్యంగా ఉండవద్దని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని, వృద్ధుల కోసం పోలింగ్ కేంద్రానికి ఒక వీల్ చైర్ ను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరు సహకరించారని, అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పని చేయాలని సూచించారు. సామగ్రిని చెక్ చేసుకుని తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సెక్టార్ ఆఫీసర్స్ కు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ శిక్షణలో కరీంనగర్, మానకొండూరు, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గాలకు చెందిన సెక్టార్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఎన్నికల విధుల నిర్వాహణపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, ఎన్నికల మెటీరియల్ నోడల్ ఆఫీసర్ మాధవి, డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ కనకయ్య, ఎంఈఓ మధుసూదనా చారి, ట్రైనర్లు తిరుపతిరెడ్డి, రజనీష్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పరశురాములు, సంపత్, పాల్గొన్నారు.

# నేటి నుండి ఇంటర్ పరీక్షలు

*(మొదటి పేజి తరువాయి)*

సంవత్సరం 5213 విద్యార్థులు, రెండవ సంవత్సరం 5891 మొత్తం 11,104 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారు. 16 ప్రభుత్వ, 8 ప్రైవేటు జూనియర్ కళాశాలలు మొత్తం 24 పరీక్ష కేంద్రాలను విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక సూపర్డెంట్, ఒక డిపార్ట్మెంట్ ఆఫీసర్, పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించడానికి ఫ్లయింగ్ స్క్వాడ్, 4 సిట్టింగ్ స్క్వాడ్స్, జిల్లా పరీక్షల బృందాలను నియమించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. పోలీసు, రెవెన్యూ, హెల్త్, ఆర్టీసీ డిపార్ట్మెంట్‌ల సమన్వయంతో అధికారులు ఇంటర్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో, ప్రశ్న పత్రాలు తెరిచే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు అమర్చారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలను చేరుకోవడానికి సెంటర్ లోకేషన్ యాప్ సైతం అధికారులు అందుబాటులోకి తెచ్చారు..

**అమలులో నిమిషం నిబంధన...**

ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నిమిషం నిబంధన వర్తిస్తుందని అధికారులు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయాన్ని కంటే గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఉండదు. పరీక్ష కేంద్రాల్లో సెల్ ఫోన్ నిషేధం విధించినట్లు అధికారులు తెలిపారు. ఇన్విజిలేటర్లు సైతం ఫోన్ లు తీసుకెళ్లలేదని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు.

**ఇంటర్మీడియట్ బోర్డ్ వెబ్ సైట్ హాల్ టికెట్లు...**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రైవేటు పాఠశాల యజమాన్యాలు హాల్ టికెట్లు జారీ చేయడంలో ఇబ్బందులకు గురి చేస్తే ఇంటర్మీడియట్ బోర్డ్ వెబ్సైట్ నుండి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకునీ పరీక్షకు హాజరు కావచ్చు. హాల్ టికెట్ పై ఆ కళాశాల ప్రిన్సిపల్ సంతకం లేకపోయినా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఇస్తామని అధికారులు తెలిపారు..

**విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు...**

విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత%శీ%గా పరీక్షలు రాయాలని జిల్లా విద్యాధికారి డి మాధవి అన్నారు. ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సిద్ధమవుతూ తగినంత నిద్రపోయి మంచి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పరీక్ష రాసే సమయంలో ఎట్టి పరిస్థితులలో మానసిక ఒత్తిడికి గురికారాదన్నారు. ఒత్తిడి లేకుండా మనసు ప్రశాంతంగా ఉంచుకోనీ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని తెలిపారు.

# లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్లో లక్ష్ మినీ ఫెస్టివల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్లోని లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన లక్ష్ మినీ ఫెస్టివల్ మంగళవారం నాడు అట్టహాసంగా జరిగింది. డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఈ కార్యక్రమానికి అతిధులుగా "క్వాంటం మైండ్ ఐక్యూ" డైరెక్టర్ జోసెఫ్ జాన్సన్ ,సీఈవో క్లెమెంట్ రాజు విచ్చేశారు .లక్ష్ మినీ ఫెస్టివల్ వేదికగా శాస్త్ర సాంకేతిక రంగంలో నూతన ఒరవడి అయిన "డెర్మటోగ్లిఫిక్స్



మల్టిపుల్ ఇంటెలిజెన్స్ టెస్ట్" ని "క్వాంటం మైండ్ ఐక్యూ" వారు కరీంనగర్ కు పరిచయం చేశారు. దీని ద్వారా కేవలం వేలిముద్రల ద్వారా పిల్లల్లోని సహజమైన మేధస్సుని, పుట్టుకతో వచ్చిన ప్రతిభని గుర్తించవచ్చు. దీని ద్వారా విద్యార్థి తన మెదడుకు సరితూగ గల ఆధిపత్యం ఉన్న రంగంలో అభివృద్ధి సాధించవచ్చు. ఈ సాంకేతికత జన్యు శాస్త్రానికి అనుబంధంగా పనిచేస్తూ పిల్లల్లోని మానసిక సమస్యల్ని పరిష్కరించగలుగుతుందని క్వాంటం మైండ్ ఐక్యూ డైరెక్టర్ జోసెఫ్ జాన్సన్, సీఈఓ క్లెమెంట్ రాజు వివరించారు. ఇదే వేదికగా పేరెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రాంలో ముస్తాక్ అలీ మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తు నిర్మాణంలో కుటుంబం, పాఠశాల బాధ్యత సమానంగా ఉంటుందని, లక్ష్ మినీ ఫెస్టివల్ నిర్వహణకై



సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన జైపాల్ రెడ్డి విద్యార్థులు తయారుచేసిన నమూనాలను ప్రదర్శించి విద్యార్థులను నైపుణ్యాన్ని మెచ్చుకున్నారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ లక్ష్ మినీ ఫెస్టివల్ లో అతిథులు, ముఖ్య అతిథులతో పాటుగా, పాఠశాల చైర్మన్ ముస్తాఖ్ అలీ, డైరెక్టర్ షేక్ అఫ్సానా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని కోలాహలంగా నిర్వహించారు.



## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి

**- డీఆర్ఓ పీ పవన్ కుమార్ - ఉత్సాహంగా సాగిన 2కే రన్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని డీఆర్వో పీ పవన్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 2కే రన్ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద 2 కే రన్ ను డీఆర్ఓ ప్రారంభించారు. 2 కే రన్ గీత భవన్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఆయా బ్యాంకుల అధికారులు, సిబ్బంది, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సాహంగా రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఓ పవన్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై గ్రామాల్లో విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్థిక వృద్ధి సాధించేందుకు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఈ నెల 26 నుంచి మార్చి ఒకటి వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 250 మంది విద్యార్థులు, యువకులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేస్తామని చెప్పారు. అందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్లకు ఎవరు స్పందించవద్దని, వ్యక్తిగత, బ్యాంకు ఖాతా వివరాలను చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో యూబీఐ డీజీఎం అపర్ణ, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణ రావు, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ రామచంద్రుడు, డీఈవో జనార్ధన్ రావు, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ స్వరూపా రాణి, స్పోర్ట్స్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి పద్మావతి, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి

**- మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు**

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో జీవనజ్యోతి పట్టణ సమాఖ్య మహాసభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు అతిధులుగా,కమిషనర్ ఎండీ ఆయాజ్ ,డిఎంసి శ్రీవాణి,ఏడీంసి మల్లిశ్వరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, పట్టణ సమాఖ్య ఇతరులకు అప్పులు ఇచ్చుకుంటూ అందరిని ఆర్థికంగా బలోపేతం చేస్తుందని వారు కొనియాడారు. ఆర్పీలు సంఘాలతో పాటు అధికారుల ఆదేశాలతో వచ్చిన సర్వేలు చేస్తున్నారని వారు కొనియాడారు. ఆర్పీలకు ఏప్రిల్ నెల నుండి 6000 పారితోషకం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎల్అర్పిలు జ్యోతి, మంజుల, సరళ, అర్పిలు, ఒబిలు పాల్గొన్నారు.





## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముందు బిఎంఎస్ ధర్నా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భారతీయ మజ్దూర్ సంఘ్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టింది. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల సురేష్ మాట్లాడుతూ ప్రధానంగాకార్మికుల సంక్షేమం కోసం, కార్మికుల ఆర్థిక అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం బి ఎం ఎస్ నిరంతర కృషి చేస్తుందన్నారు.ముఖ్యంగా కార్మికుల సంక్షేమం అభివృద్ధి , సమస్యల పరిష్కారం కోసం బిఎంఎస్ 4 వ రాష్ట్ర మహాసభల్లో చేసిన తీర్మానాల ప్రతిని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడానికి ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు..గత 12 స"లుగా సవరణ చేయని కనీస వేతనాల జిఓ ని తక్షణమే అమలు చేయాలని,అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని,.కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికులకు అందరికీ పిఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గత 10 సం ల నుండి అమలు చేయని స్ట్రీట్ వెండర్ యాక్ట్ ని వెంటనే అమలు చేయాలని,. ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ను వెంటనే పర్మినెంటు చేయాలని,అంగన్వాడీ, ఆశా, మిడ్ డే మీల్స్, ఎన్ హెచ్ఎం కార్మికుల ను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని,బీడి పరిశ్రమలను కాపాడుతూ, వారికి 5000 పెన్షన్ అమలు చేయాలని,కార్మికులు అందరికీ ఆయుష్మాన్ భారత్ ను అమలు చేయాలని,రాష్ట్రంలో దారి మళ్లించిన 1004 కోట్ల రూపాయలను భవన నిర్మాణ కార్మికుల బోర్డు లో వెంటనే జమ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.జిల్లా నాయకులు పసుల శ్రవణ్ మాట్లాడుతూ వీది వ్యాపారుల ఇబ్బందులు పెడుతున్న మున్సిపల్ శాఖ వారు ముందుగా వారికి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొర్తి శ్రీనివాస్, రేణికుంట శంకర్, మొగిలిపాలెం తిరుపతి, నక్క అరుణ్, రమణయ్య, శ్రీను, కళవ్వ చిన్నవ్వ తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పై కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం యూత్ కాంగ్రెస్ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాహనవాజ్ అధ్వర్యంలో బొమ్మకల్ ఫ్లై ఓవర్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చౌరస్తాలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్, కరీంనగర్ సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహసీన్, మండల మైనారిటీ ప్రెసిడెంట్ షహభాజ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కో అర్డినేటర్ రాజ్ యాదవ్, సందీప్, మహమ్మద్ పాషా,ఇమ్రాన్, ఖలీమ్, జాకీ, అస్లం పాల్గొన్నారు.



## ప్రజల బాగోగులు తెలుసుకోవడం కోసమే ప్రజాహిత యాత్ర

**- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజల యొక్క బాగోగులు తెలుసుకోవడం కోసమే కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్ర పేరుతో గ్రామాల్లో యాత్ర చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లు పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గం లోని వివిధ మండలాలు, గ్రామాల్లో మార్చి 2 నుండి జరగబోయే యాత్ర కు సంబందించి మంగళవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో సన్నాహాక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతీ గ్రామంలో ప్రజలెదుర్కొంటున్న వివిధ సమస్యలను తెలుసుకొని వారికి మద్దతుగా బీజేపీ ఉంటుందని భరోసా కలిపించేలా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. జాతీయ పార్టీ ఆదేశాల మేరకు ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు.ప్రజాహిత యాత్ర కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని అన్నారు.ప్రతీ బీజేపీ కార్యకర్త కూడా యాత్ర లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావ్,రంగు భాస్కరాచారి,అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి,మాజీ ఎంపీపి దొంగల రాములు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి,తిమ్మాపూర్, మానకొండూర్,ఇల్లంతకుంట, బెజ్జంకి, హుజురాబాద్, ఇల్లందకుంట మండలాల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాపాక ప్రవీణ్, కొత్త శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక రాజు, గంగిశెట్టి రాజు, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి వివిధ మండలాలకు చెందిన శక్తి కేంద్ర ఇంచార్జిలు, ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఎంపీ బండి సంజయ్ పై చొప్పదండి పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ ఫిర్యాదు

**సూర్య, చొప్పదండి**

రాష్ట్ర బీసీ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వారి మాతృమూర్తి పై ఎంపీ బండి సంజయ్ అనుచిత వాఖ్యలు చేసారని కాంగ్రెస్ శ్రేణులు చొప్పదండి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ ప్రజలను మభ్యపెడుతూ మళ్లీ ఎన్నికల్లో గెలవాలని విజయ సంకల్ప యాత్రలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడిలో బీసీ రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, వారి మాతృమూర్తి పై చేసిన అనుచద వాక్యాలకు ముక్కు నేలకు రాసి బేషరతుగా పొన్నం ప్రభాకర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల కాంగ్రెస్ నాయకులు సంజయ్ ని ఊళ్లోళ్ళల్లో అడుగుపెట్టనీయరని హెచ్చరించారు.ఇంకొకసారి పొన్నం ప్రభాకర్ పై గాని కాంగ్రెస్ నాయకులపై గాని ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన తగిన మూల్యం చెల్లించుకుంటావ్ ఖబర్దార్ సంజయ్ అని హెచ్చరించారు. దేశంలో ఎక్కడ గాని ఏ బిజెపి ఎంపీ గాని వారి పార్లమెంట్ పరిధిలో అక్షింతలు అయోధ్య గుడి ఫోటోలు పంచడం జరగలేదు కానీ ఎంపీ సంజయ్ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో రాముడు అక్షింతలు అని ఊరూరా ఇంటింటా నీ స్వార్థప్రయోజనానికి ఎన్నికల్లో గెలవడం కొరకు మాత్రమే ఈ కార్యక్రమాలు చేశారని ఆరోపించారు.ఇకముందు ఇలాంటి మతిభ్రమించిన మాటలు మాట్లాడితే ఎర్రగడ్డకు తరలించడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తిరుపతిగౌడ్,కౌన్సిలర్ కొట్టె అశోక్, మానస గంగయ్య గౌడ్, వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి చందు, మునగాల సుధాకర్ గౌడ్, పెద్ది శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప, నిజానాపురం చందు, మావురము రాములు, కోలపురి శ్రీకాంత్, యామ తిరుపతి, బొడిగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అహంకారి అరవింద్ ఒళ్ళు దగ్గర పెట్టుకో

## - సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి



**సూర్య -కోరుట్ల**

నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు . మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 సంవత్సరంలో తనను పార్లమెంటు సభ్యునిగా గెలిపిస్తే నిజామాబాదుకు పసుపు బోర్డు తీసుకొస్తానని హామీ ఇచ్చారని అలాగే మూసివేసిన చక్కర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని హామీ ఇచ్చారని ,ఒకవేళ ప్రభుత్వం గనుక తెరిపించకపోతే తాను తన సొంత నిధులతో ఇక్కడ ఫ్యాక్టరీ నిర్మిస్తానని ఆరోజు బాండ్ పేపర్ రాసి ఇచ్చారని అన్నారు. నేటి వరకు కూడా షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ కోసం కమిటీలు వేసి కార్యాచరణతో ముందుకు వస్తూ ఉంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నాడని కృష్ణారావు అన్నారు . గొప్పలు చెప్పుకునే అరవింద్ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ముత్యంపేట, బోధన్ చక్కర ఫ్యాక్టరీలు ఉన్నాయని వీటిని ఎందుకు తెరిపించలేక పోతున్నావో ప్రజలకు జవాబు చెప్పాలని అన్నారు. తాను ఎలాంటి హామీలు ఇవ్వకుండానే ఎలాంటి బాండ్ పేపర్ రాసి ఇవ్వకుండానే ఎన్నికల్లో గెలిచాను అని చెప్పే ధైర్యం ఉందా అని కృష్ణారావు నిలదీశారు . నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో కేవలం ఉపన్యాసాలకు ఇతర పార్టీ ల నాయకులను కించపరచడానికి మాత్రం పనికి వస్తాడు అని అన్నారు. తన పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని రెండు ఫ్యాక్టరీలని ఎందుకు తెరిపించలేకపోయాడని ప్రశ్నించారు. అలాగే పసుపు బోర్డు ఇస్తున్నట్టు గత శాసనసభ ఎన్నికల్లో ప్రధానమంత్రి తో అబద్ధపు ప్రచారం చేయించాడని అన్నారు .ఇప్పటికీ పసుపు బోర్డు కు సంబంధించిన కార్యాలయం బోర్డు ఎక్కడుందో అరవింద్ చూపించగలడా అని కృష్ణారావు సవాల్ చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే పుట్టి కాంగ్రెస్ పార్టీలో పెరిగి కాంగ్రెస్ పార్టీ నే కించపరుస్తున్నాడని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా విమర్శిస్తున్నాడని బిజెపి ,ఎంఐఎం మీరు ముగ్గురిదీ కలిసి ఒకే అజెండా అని దేశంలో జరిగిన అన్ని ఎన్నికల్లో కూడా ఎంఐఎం, బిజెపి యొక్క అరహస్య మిత్రులతో బయటపడ్డదని ఇద్దరూ ఇద్దరే అని రెండు పార్టీలు ఎదుర్కొంటున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 60 రూపాయలుగా ఉన్న పెట్రోల్ డీజిల్ ధరలు ఈరోజు 120 రూపాయలు చేశారు మెజారిటీ హిందువుల నుంచి ఈ పెట్రోలు ఇతరత్రా పెంచిన ధర భారాన్ని హిందువులు కూడా భరిస్తున్నారని విషయం తెలవదా ఈ రకంగా మతాన్ని వాడుకుంటూ ఎన్నికల్లో గెలుపొందడం తప్ప అభివృద్ధి అనేది భారతీయ జనతా పార్టీపాలనలో అని అన్నారు. మీ పార్టీకి చెందినటువంటి పార్లమెంట్ సభ్యుడు సుబ్రమణ్య స్వామి నరేంద్ర మోడీని అలాగే ఎక్కడైనా ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే వారి గొంతు నొక్కుతున్నారని బిజెపి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క బాంబు దాడులు జరగలేదని అరవింద్ అంటున్నాడని అయితే పుల్వామా దాడి ఘటన ఏవిధంగా జరిగిందని పుల్వామా దాడి ఘటన బాధ్యులు ఎవరో అప్పుడు జమ్మూ కాశ్మీర్ గవర్నర్గా ఉన్నటువంటిమీ పార్టీకి చెందిన సత్పాల్ మాలిక్ ప్రజలకు వివరించారని అలాంటి సత్పాల్ మాలిక్ ఇంటిపై కూడా ఈరోజు ఈడి దాడులు జరుగుతున్నాయని వాపోయారు. గత శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయిన అరవింద్ నేటి వరకు కూడా నియోజకవర్గంలో పర్యటించలేదని అన్నారు. జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా పని చేసినటువంటి వ్యక్తి మరణిస్తే ఆ వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించని పార్లమెంటు సభ్యుడుగా రికార్డులకు ఎక్కాడని అన్నారు. నీ అహంకారం చూసి నీవు ప్రజలకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు కలగజేస్తున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మీ పార్టీ కార్యకర్తలే నీకు టికెట్ ఇవ్వవద్దు అని డిమాండ్ చేస్తున్నారని, హైదరాబాద్ పార్టీ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని నీకు టికెట్ ఇవ్వద్దని నిరసన తెలిపారని, ఇంతకంటే అవమానం ఇంకే ఉంటుంది అరవింద్ కానీ నవ్విపోదురు నాకేంటి సిగ్గు అన్న చందంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తమ్ముడు నీ పైన పాంప్లెట్స్ పంపిణీ చేస్తున్నాడని ఒక నీచమైన ఆరోపణ చేస్తున్నావని ముందు నీ కార్యకర్తల గురించి ఆలోచించుకోమని నీ కార్యకర్తలని పట్టించుకోకపోవడం వలన నీకు ఈ దౌర్భాగ్య పరిస్థితి వచ్చిందని జువ్వాడి కృష్ణారావు ఎత్తిపొడిచారు . భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఆలోచించుకోవాలని ఆ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షుడు మరణించిన స్థానిక ఎంపీ అయి ఉండి ఆ కుటుంబాన్ని ఆదుకోలేదని కనీసం పరామర్శించలేదని ఇక సామాన్య కార్యకర్త విషయంలో అరవిందు ఏవిధంగా ఉంటాడో ఇప్పటికే బయట పడిందని ఇప్పుడు ఆ పార్టీ కార్యకర్తల విషయమై ఆలోచించుకోవాలని రానున్న ఎన్నికల్లో ధర్మపురి అరవింద్ ను తుక్కుతుక్కుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కృష్ణారావు కోరారు.




## జగిత్యాలలో జస్టిస్ శివశంకర్ 7 వ వర్ధంతి

**సూర్య జగిత్యాల టౌన్**



భారత సామాజిక న్యాయశిఖరం జస్టీస్ పుంజాల శివశంకర్ 7 వ వర్ధంతి జగిత్యాల పట్టణంలోని ఎస్ వి ఎల్ ఆర్ గార్డెన్స్ లో మున్నూరు కాపు నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివశంకర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించి గౌరవించాలన్నారు. అతని స్మారక పోస్టల్ స్టాంప్ విడుదల చేయాలని, భారత పార్లమెంట్ లో చిత్రపటం ఆవిష్కరించాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వం శివశంకర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై విగ్రహం ఏర్పాటు చేయాలని, నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయ%శీ% కి కు శివశంకర్ పేరు పెట్టాలన్నారు. కొత్తగా నిర్మించబోయే తెలంగాణ హైకోర్టు ప్రాంగణానికి ఆయన పేరు పెట్టాలని మున్నూరు కాపు సంఘం నాయకులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ అద్యక్షులు కందూకూరి రవిబాబు, ప్రదాన కార్యదర్శి బొల్లోజి అరుణ్ కుమార్, అసోసియేట్ అద్యక్షులు డా"అరిగెల అశోక్,కందుకూరి క్రిష్ణా రెడ్డి రిటైర్డ్ జాయింట్ కలెక్టర్, సలహాదారులు హరి అశోక్ కుమార్, అయిల సత్యనారాయణ, కళ్యాణ మండపం అద్యక్షులు బండారి రాజ్ కుమార్, మున్నూరు కాపు వర్తక వ్యాపార సంఘం అద్యక్షులు దీటి అంజయ్య పటేల్, కళ్యాణమండపం ఉపాద్యక్షులు సిరిపురం రాజేశం , కోశాధికారి అంగలి రాజన్న, కార్యదర్శి, బారతపు లింగా రెడ్డి, గంగం స్వామి, రత్నాకర్, జనగం రాజిరెడ్డి , చకినాల గంగన్న మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శివశాల మల్లన్న దేవుని పెద్దపట్నం, అగ్ని గుండాలు

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని తుమ్మెనాల గ్రామ శివారులోని పసుల పాపన్న గుట్ట వద్ద వెలిసిన శివశాల మల్లన్న దేవుని ఆలయంలో పెద్దపట్నం, బోనాలు, అగ్నిగుండాల కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు లశెట్టి నందయ్య స్వామి సుజాత ల ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా స్వామి వారి పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ప్రధాన ఘట్టాలైన పెద్దపట్నం, అగ్నిగుండాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్నం తొక్కే విధానం, అగ్నిగుండాలు, ఒగ్గు కళాకారులు చేసిన నృత్యం భక్తులను ఎంతో ఆకర్షించాయి. మల్లన్న దేవుని దర్శించడానికి వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి సదుపాయం, చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నందయ్య స్వామి భక్తులకు పసుల పాపన్న గుట్ట చరిత్రను వివరించారు. ఈ గుట్టపైన గంగి ఆవులు నివసించేవని, ఋషులు తపస్సు చేసే వారని తెలిపారు. గంగి ఆవులు ఇచ్చేటువంటి పాలనే ఋషులు సేవించి జీవించేవారని తెలిపారు. పసుల పాపన్న అంటే పశువుల కాపరి కాదని కాలభైరవుడని అన్నారు. మల్లన్న స్వయంభు గా వెలసిన ఈ పసుల పాపన్న గుట్ట మహిమగలదని ఆయన భక్తులకు వివరించారు. శివశాల మల్లన్నను దర్శించుకున్న భక్తులు ఎంతోమంది తమ తమ బాధల నుండి విముక్తి పొందిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మనాల మాజీ సర్పంచ్ వేముల లక్ష్మీ లింగన్న, మాజీ ఉప సర్పంచ్ అప్పాల మల్లేష్, ఎంపీటీసీ ఆకుబత్తిని తిరుపతి, మాజీ ఎంపిటిసి ముత్తినేని మౌనిక మల్లేష్, మాజీ వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఓడినా జీవన్ రెడ్డికి మంత్రి పదవి

## - మోడీ ప్రభంజనంతో అరవింద్ గెలుపు ఖాయం - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి

**సూర్య జగిత్యాల**



నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా జీవన్ రెడ్డికి టికెట్ దక్కి పోటీలో ఓడితే రాష్ట్రం లో మంత్రి పదవి దక్కుతుందని, మోడి ప్రభంజనంతో ఎంపీ అరవింద్ కచ్చితంగా గెలిచి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. జగిత్యాల లోని కమలా నిలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వాఖ్యలపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జగిత్యాల లో బీజేపీ సంకల్ప యాత్ర ముగియక ముందే ఎక్కడ ఓడిపోతనోననే భయం తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారని ఎద్దేవ చేశారు. ఇందిరా గాంధీ అపర కాళిక అని తాను అనలేదని వాజ్ పాయ్ మీడియా కు చెప్పిన వీడియో చూడలని చురకలంటించారు. మీ కాంగ్రెస్ నాయకులు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి బలి దేవత అని సంభోదించిన విషయాన్ని మరిచిపోయారని మండిపడ్డారు. అప్పటి యువ నాయకుడు అరవింద్ చెరుకు రైతుల కోసం పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. వైఎస్ రాజ శేఖర్ రెడ్డి హాయం లో వేసిన హౌజ్ కమిటి లో జీవన్ రెడ్డి మెంబర్ గా ఉండి రైతుల కోసం ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. దశాబ్దాల కాలం లో రైతులకు లబ్ది చేయని మీరు ఇప్పుడు చేస్తామని చెపితే ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. మీ గత చరిత్ర విప్పితే బాగుండదని, మేం ఎం చేశామో ప్రజలకు చెప్పేందుకు పక్క లెక్కలు ఉన్నాయని తెలిపారు. ఉగ్ర వాదులకు అడ్డగా మారకుండా జగిత్యాల ను చూసుకుంటే చాలన్నారు. ఆదాని, అంబానీలు బీజేపీ పాలన లో ఎదిగినట్లు మాట్లాడుతున్నారని, చరిత్ర లో ఇందీరా గాంధీ, రేవంత్ రెడ్డి ఎందుకు వెల్లి వంగి వంగి ఫోటోలు దిగారో చెప్పాలని ప్రశ్నించారు. ఎంపీ అరవింద్ బాండ్ పేపర్ హామీ మేరకు పసుపు బోర్డు మంజూరు చేశారని, క్వింటాల్ కు రూ. 13 వేలు పలుకుతుందన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లో 18 లక్షల మందికి ఉచితంగా పీడీఎస్ రైస్, 4 కోట్ల మంది పేదలకు ఇండ్లు, 6 లక్షల పేదలకు ఆయూష్మాన్ భారత్ కార్డులు, 70 వేల మంది సుకన్య యోజన కార్డు దారులు, 6 వేల కోట్ల రుణాలు మహిళా సంఘాలకు రుణాలు, వీధి వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు, ముద్రా లోన్లు మంజూరైయ్యాన్నారు. అరవింద్ ప్రత్యేక చొరవ తో రూ. 3500 కోట్ల తో ఆర్మూర్ టూ మంచిర్యాల్ 4 లైన్స్ రోడ్డు, 53 వేల కోట్ల తో రైల్వే స్టేషన్ అధునీకరణ పనులు జరుగుతున్నాయని వివరించారు. జగిత్యాల జిల్లా కు నవోదయ స్కూల్ సాంక్షన్ అయిందని, గ్రామీన్ సడక్ యోజన్ కింద 80 గ్రామాలను కలిపేలా 22 రోడ్లు మంజరు చేశాం.. చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని చెప్పారు. మహా కాళేశ్వర్ కారిడార్, కాశీ కారిడార్, రామాలయ నిర్మాణం మోడీ హాయం లో జరిగాయన్నారు. గుళ్లు కట్టామని చెపుతున్న జీవన్ రెడ్డికి కొండగట్టు కోనేరు, ధర్మపురి గోదావరి ఎందుకు కనిపించలేదో చెప్పాలని ప్రశ్నించారు. కొడంగల్ కు సీఎం రేవంత్ రెడ్డి 4 వేల కోట్లు తీసువెళ్లారని, ఇప్పటికైనా ఫండ్స్ తీసుకురావాలని సూచించారు. గతం లో వైఎస్ రాజశేకర్ రెడ్డి హాయం లో ఎమ్మెల్యే ఓడిన జీవన్ రెడ్డికి మినిస్టర్ పదవి వచ్చిందని, ఇప్పుడు ప్రజలు జీవన్ రెడ్డిని ఓడకొట్టినా మినిస్టర్ పదవి దక్కుతుందని జోస్యం చెప్పారు. ఆరవింద్ గెలుపు తో కేంద్ర మంత్రి పదవి వరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర మినిస్టర్ల తో జగిత్యాలను అభివృద్ధి చేసుకుందమన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు రంగు గోపాల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి, జగిత్యాల రురల్ మండల్ అధ్యక్షుడు నలువాల తిరుపతి,పట్టణ ప్రధానకార్యదర్శి ఆముద రాజు,జిల్లా కోశాధికారి సుంకేట దశరథ్ రెడ్డి, సింగం పద్మ,కాసేటి తిరుపతి, వంశీ,ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదురుట ధర్నా

## - కార్మిక సంక్షేమ మండళ్లను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్..

**సూర్య పెద్దపల్లి**

స్కీం ఉద్యోగులు, అంగనవాడి వర్కర్స్, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు బూర్ల లక్ష్మినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల రామగుండంలో జరిగిన బిఎంఎస్ 4వ త్రైవార్షిక రాష్ట్ర మహాసభల సందర్భంగా చేసిన తీర్మాణాలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి కలెక్టరేటు ముందు మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించడం దారుణమన్నారు. అలాంటి వారికోసం కార్మిక



మండళ్ళను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతన జీవో అమలు కాకపోవడం వల్ల శ్రమదోపిడి జరుగుతోందన్న ఆయన, జీవో 5ను అమలు చేయాలని కోరారు. వీధి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉండాల్సిన అవసరం ఉందని, వీధి వ్యాపారులను గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆటో, ప్రైవేటు రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టరు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాలో జిల్లా ప్రధాన కార్యదర్శి కంది శ్రీనివాస్ గౌడ్, సింగరేణి కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ఆర్ ఎఫ్ సి ఎల్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బంక రాజేష్, ఎన్టిపీసి కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి ఎన్.సాగర్ రాజు, కోశాధికారి చల్ల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థ లో క్రీడలకు అధిక ప్రాధాన్యం

**-ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2022-23 వ ఆర్థిక సంవత్సరానికి గాను ఏరియా స్థాయి లో నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచి రీజియన్ స్థాయి క్రీడల్లో పాల్గొన్న వివిధ గనులు, విభాగాలకు చెందిన క్రీడాకారులకు మంగళవారం జీఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడా దుస్తులను అర్జీ -3 జీఎం నరేంద్ర సుధాకరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ క్రీడాకారులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, కోల్ ఇండియా స్థాయిలో రాణించి సంస్థ పేరును ఉన్నత స్థాయిలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం. ఆర్.సి. రెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సిహెచ్.వెంకటరమణ, ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డివైపిఎం గుర్రం శ్రీహరి, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ బి.వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## అయోధ్యకు తరలి వెళ్లిన రామ భక్తులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి గ్రామానికి చెందిన నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో రామ భక్తులు మంగళవారం అయోధ్యకు తరలి వెళ్లారు. గ్రామ పురవీధుల గుండా భక్తి గీతాలు ఆలపిస్తూ, భజనలు కీర్తనలు చేస్తూ,రామనామ స్మరణతో ఊరేగింపుగా తరలి వెళ్లారు. అయోధ్యకు తరలి వెళ్ళిన వారిలో ముస్కు శ్రీనివాస్, ఆకారపు రమణారెడ్డి ,ముస్కు తిరుపతి, అనుముల రాజి రెడ్డి (భీమన్న)ముస్కు దండ రాములు, అనుముల రాజు, ముస్కు కొండయ్య ,ముస్కు అశోక్ ,బుచ్చయ్య, రాజిరెడ్డి, శ్రీనివాస్, రమేష్ ,అనంతరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వీక్ లో భాగంగా 2 కే రన్..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఆర్థిక అక్షరాస్యత వీక్ 2024లో భాగంగా మంగళవారం పెద్దపల్లి పట్టణంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో 2 కే రన్/వాక్- థాన్ అమర్ నగర్ నుండి అయ్యప్ప టెంపుల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి లోని గర్ల్స్ హై స్కూల్ లో బ్యాంకర్లు పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో 5వ తరగతి లో ప్రవేశాలు..

**సూర్య పెద్దపల్లి**

స్పోర్ట్స్ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కోసం ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు దరఖాస్తులు చేసుకోవాలని కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నతానియల్ తెలిపారు.అట్టి దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ అర్హత గల గిరిజన విద్యార్థిని, విద్యార్థుల నుండి వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయిన్ పల్లి, హైదరాబాద్, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల బాలుర (ఆదిలాబాద్ జిల్లా), కిన్నెరసాని బాలుర (బి.డి. కొత్తగూడెం జిల్లా), ఉట్నూర్ బాలుర (ఆదిలాబాద్ జిల్లా), కొత్తగూడ బాలుర (మహబూబాబాద్ జిల్లా). ఆసిఫాబాద్ బాలికలు (కె. బి ఆసిఫాబాద్ జిల్లా), కాచనపల్లి బాలికలు (బి.డి. కొత్తగూడెం జిల్లా) పాఠశాలలలో 2024-25 సంవత్సరమునకు గాను 5వ తరగతి లో ప్రవేశాల కొరకు ధరఖాస్తుల స్వీకరిస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు తమ దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయ పని వేళల్లో సమర్పించాలని, విద్యార్థుల వయస్సు 2024 ఆగస్టు 31 నాటికి (9) నుండి (11) సంవత్సరాల లోపుఉండాలని , జిల్లా స్థాయి కమీటి ద్వార దేహ దారుడ్య పరీక్షల అనంతరం ఎంపిక చేయబడు తుందని, కరీంనగర్ జిల్లాలో మార్చి 4 నుంచి 6 వరకు ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9059175379 నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

## మార్చి 4న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మార్చి 4 సోమవారం రోజున నిర్వహించ నున్నట్లు జెడ్పీ సి.ఈ.ఓ. - కె.నరేందర్ మంగళవారం తెలిపారు. మార్చి 4న మధ్యాహ్నం 2 గంటలకు రామగుండం ఎన్.టి.పి.సి. మిలీనియం హాల్ నందు నిర్వహించు జెడ్పీ సర్వసభ్య సమావేశానికి సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జెడ్పీ సి.ఈ.ఓ. కోరారు

## మోడీ మరోసారి ప్రధాని కావాలని దళిత నేత పాదయాత్ర

**సూర్య పెద్దపల్లి**



భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మరోసారి అఖండ విజయం సాధించాలని దళిత నేత మాతంగి హనుమయ్య పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో పాదయాత్ర చేపట్టారు. మంగళవారం హనుమయ్య చేపట్టిన పాదయాత్ర పెద్దపల్లి పట్టణానికి చేరుకున్న సందర్భంగా బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాతాంగి హనుమయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ యువ సంఘటన ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. భారత కీర్తి పతకాన్ని విశ్వ వాప్తం చేసిన మోడీని ప్రధానిగా చేయడంలో ప్రతి ఒక్కరు తమ భాగ్యస్వామ్యాన్ని అందించాలని కోరారు. తనకు అవకాశం ఇస్తే పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేస్తానని అన్నారు.

## అడ్రియాల పిఓఏ సాయి శ్రీనివాస్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అడ్రియాలలో పనిచేసే పిఓఏ ఐనాల సాయి శ్రీనివాస్ ను సెంటినరీ కాలనీ లోని జిఎం కార్యాలయంలో ఆర్జీ-3, ఏపిఏ పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ నెల 29వ తేదీన పిఓఏ ఐనాల సాయి శ్రీనివాస్ పదవీ విరమణ పొందనున్నారు. ఈ సందర్భంగా పిఓఏ ఐనాల సాయి శ్రీనివాస్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు కావూరి మారుతీ, వడ్లకొండ సునీల్ ప్రసాద్, గుర్రం శ్రీహరి, రవిచంద్ర, పి.రాజేశం, తదితరులు పాల్గొన్నారు.






## మాజీ ఎమ్మెల్యే చందర్ కు పితృవియోగం

**సూర్య-గోదావరిఖని**

రామగుండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ కు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి మల్లయ్య(82) అనారోగ్యంతో మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మల్లయ్య, చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ శాసనసభ్యులు సోమారపు సత్యనారాయణ తో పాటు పలువురు ప్రముఖులు మల్లయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించి చందర్ ను ఓదార్చారు. అనంతరం జరిగిన మల్లయ్య అంతిమయాత్రలో కొప్పుల ఈశ్వర్ పాల్గొని పాడే మోశారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా మాజీ ఎమ్మెల్యే చందర్ మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి, తండ్రి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ ద్వారా మల్లయ్య నేత్రాలను హైదరాబాద్ ఐ బ్యాంక్ కు తరలించారు.

## అడ్రియాల 3వ సీమ్ లో 15 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు

**-రూ.50 కోట్ల తో రోడ్డు హెడ్డర్స్**

**-35 కిలోమీటర్ల ట్రంక్ రోడ్డు డ్రైవేజ్**

**-29 వ తేదీన సీఅండ్ఎండీ బలరాం చే ప్రారంభం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలోనే అతిపెద్ద గని అడ్రియాల గని లో 3వ సీమ్ పనులను ఈ నెల 29 వ తేదీన సింగరేణి సీఅండ్ఎండీ నూనవత్ బలరాం నాయక్ ప్రారంభించనున్నారు. రూ.1250 కోట్ల తో ఈ గనిని అక్టోబర్ -2015 లో ప్రారంభించారు. మొదట సీమ్ లో 4 ప్యానల్స్ ఉండగా, రెండు ప్యానెల్స్ లో బొగ్గును తొలగించి మూసివేశారు. 3వ ప్యానెల్ లో బొగ్గు ఉత్పత్తి మే-2024 వరకు పూర్తి అవుతుంది. ఈ మూడు ప్యానల్స్ నుంచి 90 లక్షల టన్నుల బొగ్గు తొలగించారు. 4వ ప్యానెల్ జనవరి-2025 లో ప్రారంభమై, 2027 వ సంవత్సరంలో మూసివేస్తారు. ఈ క్రమంలో ముందస్తు ప్రణాళిక లో భాగంగా 3వ సీమ్ ను డెవలప్మెంట్ పై దృష్టి సారించారు. ఓసీపీ-2 క్వారీ లోని 210 మీటర్ల లోతుల్లోని పంచ్ ఎంట్రీ లు (సొరంగాల వద్ద) ఈ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.50 కోట్ల విలువ చేసే రెండు రోడ్డు హెడ్డర్స్ ద్వారా 5 సంవత్సరాల వరకు 35 కిలోమీటర్ల డ్రైనేజీ (దారి) తయారు చేస్తామని ఏ.ఎల్.పీ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు లు తెలిపారు. 3వ సీమ్ లో 4 ప్యానెల్స్ ఉన్నాయని, 15 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని వారు తెలిపారు. ఈ నెల 29 వ తేది న డెవలప్మెంట్ పనులను సీఅండ్ఎండి ఎన్. బలరాం నాయక్ తో పాటు డైరెక్టర్ లు ఎన్.వి.కే శ్రీనివాస్ ( ఆపరేషన్స్), జి.వెంకటేశ్వర్ రావు( పీ అండ్ పీ), బి. సత్యనారాయణ ( ఈ అండ్ ఏం) లు ప్రారంభిస్తారని వారు తెలిపారు.



# మంత్రి పొన్నం పై ఎంపి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సరికావు

## - సాహెబ్ హుస్సేన్

**సూర్య, వీణవంక**

ప్రజాహితయాత్రలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎంపి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్ అన్నారు. బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ. సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ లో ఎన్నడైన బీసీల గురించి మాట్లాడావా బండి సంజయ్ అని ఎద్దేవా



చేశారు. రెచ్చగొట్టే మాటలు తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోని రాజకీయ అవగాహన లేని మూరు?నివి అని, నువ్వా మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడేది అని ఆరోపించారు. నువ్వు నీ తల్లికి పుట్టుంటే ఇంకొకరి తల్లి గురించి ఇలా మాట్లాడవని, అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానాన్ని ప్రవేశపెట్టేలా కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేరు తీసే అర్హత లేదని, బీసీ వ్యతిరేకివి నువ్వు అని ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రతి మహిళ, తల్లిని గౌరవించే ప్రతి ఒక్కరూ నిన్ను ఓడించి తీరుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గంగాడి రాజిరెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, అడిగొప్పుల సంపత్, చొక్కా రావు, నల్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబాల రంగయ్య, సార్ల మధునయ్య, జున్నుతుల రాజిరెడ్డి, సంధి సురేందర్ రెడ్డి, మదాసు సునీల్, పానుగంటి మధుకర్, ఒద్దపల్లి కొమురయ్య, ఎండీ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ చిల్లర బుద్దులు ప్రజలకు తెలుస్తున్నాయి

## - జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

హుస్నాబాద్ నియోజకవర్గం లో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేస్తున్న ప్రజాహిత యాత్ర పై రాళ్ళ దాడి చేసిన కాంగ్రెస్ నాయకుల చిల్లర బుద్ధులను ప్రజలు గమనిస్తున్నారని కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండల కేంద్రం లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో శాంతియుతంగా జరుగుతున్న ప్రజాహిత యాత్ర లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటుండటంతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు.సంజయ్ మాటలను వక్రీకరణ చేసి లేనిపోని కాంగ్రెస్ వారు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.గతంలో బండి సంజయ్ పై కరీంనగర్ లో పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ మూడవ స్థానంలో నిలిచిన సందర్భం ఇంకా మర్చిపోలేక ఇలా దాడులు చేసి చిల్లర గుణాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు.ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్న యాత్ర కు పోలీస్ యంత్రాంగం బందోబస్తు కలిగించాలని లేనిపక్షం లో ప్రజలే రక్షణగా ఉంటారని తెలిపారు.మరోసారి ఇలాంటి దాడులు చేసినట్లుయితే పార్టీ కార్యకర్తలు కూడా ప్రతి దాడులు చేస్తామని హెచ్చరించారు.



# దళితులను రెచ్చగొడుతున్న బిఆర్ఎస్

## - సొల్లు బాబు

**సూర్య, హుజురాబాద్**

దళిత బంధు నిధుల విడుదల జాప్యం అంటూ దళితులను బిఆర్ఎస్ నాయకులు రెచ్చగొడుతున్నారని, దళిత బంధు ఆపిందే ఆ నాయకులని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పథకం ఆగడానికి కారణం ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని, కావాలనే ఆయన రాజకీయం చేస్తున్నారని అన్నారు. దళితబంధు పథకాన్ని బంద్ చేసిందే బిఆర్ఎస్ పార్టీ అని, అధికారంలో వాళ్లు ఉన్నప్పటికీ ఎందుకు దళిత బంధు డబ్బులను విడుదల చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కావాలనే దళిత బంధు డబ్బులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆపడం జరిగిందని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విధులు సక్రమంగా చేయకుండా చేసి సెలవు పై వెళ్లే విధంగా చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీయే అని అన్నారు. దళిత బంధు డబ్బులు విడుదల చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగానే ఉందని, ఇలాంటి రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి కిరణ్, లంకదాసరి లావణ్య, కుర్ర శ్రీనివాస్ గౌడ్, యేముల పుష్పలత, ఎండి. అఫ్సర్, ఆలేటి సుశీల, కొలిపాక శంకర్, మిడిదొడ్డి రాజు, ఆడేపు ఐలయ్య, బండారి సదానందం, రాంచంద్రం, టేకుల శ్రావణ్, జక్కుల రమేష్, నర్సింగ్, బొరగాల రాజయ్య, సొల్లు సునిత, చల్లూరి విష్ణువర్ధన్, ఎండి. సాధిక్, ఎండి. రియాజ్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్ లో మంగళవారం జరిగిన ఫేర్ వెల్ డే లో విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఫేర్ వెల్ డే సందర్భంగా కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని, విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను గుర్తుంచుకొని ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. మధ్య తరగతి కుటుంబాలకు అనుగుణంగా తక్కువ ఫీజులతో కార్పొరేట్ చదువులు తమ పాఠశాల అందిస్తుందని అన్నారు. ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయ బృందం వారి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కరస్పాండెంట్ పరాంకుశం కిరణ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. స్వరూపారాణి, ఉపాధ్యాయ బృందం శ్రీధర్, షాహిన్ కుమారి, సతీష్, రాజేష్, రమాదేవి, రాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





# దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలి

## - ధర్మసమాజ్ పార్టీ డిమాండ్

**సూర్య, జమ్మికుంట రూరల్**

దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని ధర్మసమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గంను దళిత బంధు పైలట్ ప్రాజెక్టు కింద ఎంచుకోవడం జరిగిందని, అందులో భాగంగా నియోజకవర్గంలో ఉన్న 2 వేల దళిత కుటుంబాలు మొదటి విడత క్రింద లబ్ధి పొందడం జరిగిందని అన్నారు. కానీ రెండో విడత నిధులు త్వరలో మంజూరు చేస్తామని, ఆ నిధులు మంజూరు చేయక రెండు సంవత్సరాలుగా కాలయాపన చేయడం జరిగిందని, ఈ విషయం మీద ఎన్నోసార్లు అధికారులను కలిసిన ప్రభుత్వం నుండి మాకు ఎటువంటి ఆదేశాలు లేవని చెప్పి తీరా సమయానికి ఎలక్షన్ కోడ్ ను సాకుగా చూపెట్టి గత ప్రభుత్వం తప్పించుకుందని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అయినా దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేయాలని అధికారులకు పలుమార్లు విజ్ఞాపన పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కావున తమరి ద్వారా అయినా గాని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి దళిత బంధు రెండో విడత కుటుంబాలను ఆదుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ నుండి విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల నాయకులు సందీప్, సాగర్, అభిలాష్, మహేశ్, వివిధ మండల నాయకులు శ్రీనివాస్, రాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ రవితేజ పాల్గొన్నారు.

# ఎస్పీకి అభినందనల వెల్లువ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కు పోలీసు అధికారులు అభినందనలు తెలిపారు. సెలక్షన్ గ్రేడ్ లెవెల్ 13 ఇన్ ద పే ఆఫ్ మ్యాట్రిక్స్ ఆఫ్ ఐపీఎస్ గా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర స్థాయి కుంగ్ఫు కరాటే పోటీల్లో కోరా జాన్సన్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈ నెల 25 న ఆదివారం కరీంనగర్ జిల్లాలో బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో రెవెన్యూ గార్డెన్స్లో రాష్ట్రస్థాయి కుంగ్ఫూ కరాటే పోటీలు నిర్వహించారు. ఇందులో నగరంలోని కోరా జాన్సన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎమ్. మనస్విని. పి. అనన్య పాల్గొన్నారు. ఇందులో మనస్విని కాంస్య పతకం, అనన్య సిల్వర్ పతకం సాధించారు. దీనికి గాను పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరిక్రిష్ణ, సంతోష్ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు.



# దుర్శేడ్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా తోట తిరుపతి,

**సూర్య,కరీంనగర్ రూరల్**

కరీంనగర్ మండలం దుర్శేడ్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా తోట తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,మంగళవారం దుర్శేడ్ ప్రాథమిక సహకార సంఘంలో నిర్వహించిన బై ఎలక్షన్ లో తోట తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,ఏడాదిక్రితం చైర్మన్ బల్మూరి ఆనందరావు గుండెపోటుతో మృతి చెందగా వైస్ చైర్మన్ గోనె నర్సయ్య ఇన్చార్జి చైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ ప్రకటించడం తో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు 10మంది డైరెక్టర్లతో కలిసి తోట తిరుపతిని ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోనె నరసయ్య, కరీంనగర్ మండల పార్టీ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి దురుషేడ్, గోపాల్పూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ లు సుంకిశాల సంపత్ రావు,ఆరె శ్రీకాంత్ ఉరడి మల్లారెడ్డి సంఘం డైరెక్టర్లు, ఎలక్షన్ ఆఫీసర్ గీతారాణి,కోరుకంటి వేణు మాధవ రావు. సీఓ నేతి వేణుమాధవ్ వేల్పుల సంపత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, రక్షణకి షీ టీమ్స్ తో మరింత భరోసా.

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జ్యోతిబా పూలే స్కూల్ , కాలేజ్, లక్ష్మీపూర్ లో షీ టీం, %ూుఖ% టీమ్, ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు షీ టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 8712670783 వాట్సప్ ద్వారా కూడా పిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లా పరిధిలో పాఠశాలలు/కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్,ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీ టీం ఫోన్ నెంబర్ 8712670783 కి కాల్ చేసిన కాని, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీమ్స్ సహాయం పొదాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో %ూా×% లు వలీ బెగ్, శంకరయ్య , ఉమెన్ కానిస్టేబుల్ లు సౌజన్య , పూజిత, మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి -ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ**

**- గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా పంపించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పరీక్షల సమయాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి పంపిణీ చేశారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు వీటిని అందజేశారు. మంగళవారం పట్టణంలోని విద్యానగర్ శివనగర్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్ ప్యాడ్లు పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ పాఠశాల విద్య వ్యవస్థలో ఒకటవ తరగతి నుండి ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టి పిల్లలకు మౌలిక వసతులు కల్పించడం కోసం ప్రత్యేక నిధులు విడుదల చేశారన్నారు. ప్రస్తుత శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు గత ప్రభుత్వ



హయాంలో గిఫ్ట్ ఏ స్మైల్ అనే గొప్ప కార్యక్రమాన్ని రూపకల్పన చేసి కోవిడ్ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ కొనివ్వడంతో పాటు, దివ్యాంగ సోదరులకు స్కూటీలను పంపిణీ చేయడం,విద్యార్థులకు టాబ్ లను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇతరులకు సేవ చేయడం వల్ల వారి ముఖాలలో విరబూసే చిరునవ్వు వెలకట్టలేని సంతోషాన్ని ఇస్తుందనే సందేశం ఇస్తూ ఎంతో మందికి మార్గదర్శకంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గివ్ తెలంగాణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. విద్యార్థుల జీవితంలో పదవ తరగతి భవిష్యత్తును నిర్ణయించేదిగా ఉంటుందని, విద్యార్థులు ఉన్న ఈ కాస్త సమయాన్ని వృధా చేయకుండా చదువు మీద శ్రద్ధతో బాగా చదువుకొని అత్యధిక మార్కులు సాధించి చదువుతున్న పాఠశాలకు, తల్లిదండ్రు లకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావ్, జిల్ల గ్రంథాలయ శాఖ మాజీ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు వెల్దండి దేవదాసు, గెంట్యాల శ్రీనివాస్, పార్టీ పట్టణ కార్యదర్శి మ్యాన రవి, బి ఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సబ్బని హరీష్, సామల శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతా నగర్, శివనగర్, వెంకంపేటల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**సూర్య చందుర్తి**



తెలంగాణ రాష్ట్రంలో నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాగా చందుర్తి మండల కేంద్రంలో అనే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసిందని ఇట్టి పరీక్ష కేంద్రంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 81 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 107 మంది మొత్తం 188 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడుతున్నాయని ప్రతి విద్యార్థి పరీక్షలకు హాజరు కావాలని పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పరీక్షల చీఫ్ సూపరిండెంట్ జి మల్లేశం తెలిపారు పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షల సమయంలో అటువైపు ఇతరులు ఎవరు రాకూడదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పరీక్షల డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు



## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గిఫ్ట్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పరీక్ష ఫ్యాడ్ల,పెన్నుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ అనే గొప్ప కార్యక్రమానికి రూపకల్పన చేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు,విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి మార్గదర్శకంగా నిలిచిన జన హృదయనేత అని అన్నారు.గిఫ్ట్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గివ్ తెలంగాణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులను దాదాపు 827 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే కేటీఆర్ అందేలా ఏర్పాట్లను చేశారని అన్నారు.విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువు పై శ్రద్ధతో, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,తల్లి దండ్రులకు,పాఠశాలకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.అనంతరం విద్యార్థులకు ప్యాడ్ లను,పెన్నులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగ రావు,జిల్ల గ్రంథాలయ శాఖ మాజీ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ లు వెల్దండి దేవదాసు,గెంట్యాల శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి మ్యాన రవి,బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సబ్బని హరీష్,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిసి సెల్ మండల ఉపాధ్యక్షులుగా తిరుపతి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా చొప్పదండి పట్టణానికి చెందిన యామ తిరుపతి నియామకం అయ్యారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం తిరుపతి నియామక పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కొట్టా అశోక్,పెరుమాళ్ళ మానస గంగయ్య గౌడ్,ముద్దసాని రంగన్న, కదారి శంకర్, నిజానపురం చందు,మాజీ సర్పంచ్ చిలుక లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ బండి సంజయ్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు..

**సూర్య బోయినపల్లి 02**

రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీద అనుచిత వాక్యాలు చేసిన ఎంపీ బండి సంజయ్ మీద ఈ రోజు బోయినపల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుస రవీందర్ మాట్లాడుతూ దేవుడు పేరు చెబుతూ రాజకీయ పబ్బాం గడిపే నువ్వెక్కడ..ప్రజల కోసం పోరాటం చేస్తు ప్రజా సమస్యల కోసం పాటుపడే వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్కడ. బోయినపల్లి పోలీస్ స్టేషన్లో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై పిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి.ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేసినాఉద్యమ కారుడు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్. దేవుడు పేరు చెప్పుకుంటూ పబ్బం గడుపూడు తప్ప ఏం చేసినవ్ నువ్వు కరీంనగర్ కు ఏం అభివృద్ధి చేసావో చెప్పక వ్యక్తిగత ఆరోపణలు చెయ్యి. ఎంపీ బండి సంజయ్ నీ తప్పును ఒప్పుకొని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి క్షమపన చెప్పాలి.ప్రజా సమస్యలను పట్టించుకోవు.,గ్రామాల అభివృద్ధి లేదు, దేవుని పేరు చెప్పి రాజకీయం చేశుడు తప్ప ఏం తెలుసు నీకు రాబోయే కాలంలో ప్రజలు ఎంపీ బండి సంజయ్ కి బుద్ధి చెబుతారు.60 యేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగింది అదే అభివృద్ధి పలాలను ఇప్పుడు అనుభవిస్తున్నారు.ప్రభుత్వ ఆస్తులను అమ్ముకొని దోచుకు తిన్నది మీ బీజేపి ప్రభుత్వం రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ ప్రజలు నీకు తప్పకుండా బుద్ధి చెబుతారు.ఎన్ని తప్పుడు పనులు చేసి ఎన్ని కోట్లు సంపాదించినవో అందరికీ తెలుసు . మరోసారి రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూసరవీందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏనుగుల కనకయ్య , కొదురుపాక ఎంపీటీసీ బాలగోని గౌతమి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు బోయిని ఎల్లేష్, పిట్టల మోహన్, అనుముల హరికృష్ణ, కత్తెరపాక శ్రీనివాస్, మమ్మద్ హుస్సేన్ ,గుడి శేఖర్ రెడ్డి ,ఎండి బాబు, నజీర్, కైలాసం, మూదం శ్రీనివాస్, అమ్మిగల్ల గోపాల్, జలంధర్, నక్క శ్రీకాంత్, జాగిరి వెంకటేష్ ,కర్ణాకర్, నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**సూర్య చందుర్తి**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా ఎస్ డి ఎఫ్ ద్వారా పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయగా కరీంనగర్ ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులకు గాను 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కాగా వాటిలో చందుర్తి మండలం లోని పలు అభివృద్ధి పనుల కొరకు ఒక కోటి నాలుగు లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు ఇట్టి నిధులు తాగునీటి అవసరాలకు పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి నూతన బోరుబావుల నిర్మాణానికి కేటాయించినట్లు వారు తెలిపారు నిధులు మంజూరుకు సహకరించిన మంత్రికి అలాగే శాసనసభ్యులు ఆది శ్రీనివాసులకు మండల ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంంటి రామస్వామి నాయకులు పులి సత్యం గొట్టే ప్రభాకర్ భీమరాజు కనకరాజు లింగంపల్లి అజయ్ దారం రామచంద్రం దెబ్బటి వెంకటేశం తదితరులు ఉన్నారు



## పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరిపై హర్షం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 2 కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.సోమవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అభివృద్ధికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదా లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో రెండు కోట్ల రూపాయలతో బాలికల పాఠశాలలో మూత్రశాలలను,బోర్లకు,ప్రతి వార్డులో డ్రైనేజీలు,రోడ్డు నిర్మాణ పనులకు వినియోగించా లని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు,జిల్లా నాయకులు వైద్య శివప్రసాద్,పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు స్వర్గం రాజు,నక్క నరసయ్య,రఫీ,అస్లాం,నల్ల శ్రావణ్,గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూర్య వేములవాడ**



దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శైవ క్షేత్రంలో మహా శివరాత్రి జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వేములవాడలో మహాశివ రాత్రి జాతర నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లను సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మార్చి 7 నుంచి మార్చి 9 వరకు 3 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇబ్బందులు కలుగకుండ అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. 3 షిఫ్టులలో పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ రెగ్యులర్ గా మానిటర్ చేసేందుకు సెక్టార్ వారీగా సంబంధిత అధికారులను నియమించాలని, మున్సిపల్, టెంపుల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. త్రాగునీరు మూత్రశాలలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. జాతర సందర్భంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది అవసరమైన మందులతో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన మేర టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, దేవస్థానం క్యూలైన్లు పరిసర ప్రాంతాలు రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని, ప్రతి 100 మీటర్లకు త్రాగునీటి ట్యాపులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ మాట్లాడుతూ ఈ సారి భక్తుల రద్దీ పెరిగే నేపథ్యంలో అవసరమైన మేర తాత్కాలిక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, క్యూలైన్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలుగకుండ ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, పోలీస్ బందోబస్తు సిబ్బందికి అవసరమైన వసతి ఏర్పాటు చేయాలని, పార్కింగ్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణకు జెసిబి, టోయింగ్ వాహనాలను సిద్ధం చేయాలని ఎస్పీ అన్నారు. ఈ పర్యటనలో వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, ఆలయ ఈఈ రాజేష్, ఏఈఓ జయ కుమారి, టౌన్ సీఐ కరుణాకర్, ఆలయ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎం ఎనీ టైం మూతేనా..?

**- మూసి ఉన్న ఎస్బిఐ ఎటిఎం తో ప్రజల అవస్థలు**

**- పట్టించుకోని బ్యాంక్ అధికారులు**

**సూర్య,రాయికల్**




రాయికల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో వర్తక సంగం వెళ్లే దారికి పక్కన ఉన్న ఏటీఎం గత వారం రోజుల నుండి మూసి ఉండడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాయికల్ స్టేట్ బ్యాంక్ పరిధిలో ఖాతాదారులు ఎక్కువ ఉండడం,అలాగే ప్రజల సౌలభ్యం కోసం రాయికల్ పట్టణంలో ఏటీఎంలు ఏర్పాటు చేసిన, బ్యాంకు అధికారులు వాటిలో డబ్బులు నిలువ ఉంచకపోవడంతో ఎప్పుడు మూతపడి ఉంటున్నాయి. ఏటీఎం మూసి ఉండడంతో పట్టణ,మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికి సంబంధిత బ్యాంక్ అధికారులు స్పందించి ఏటీఎంలను నిర్విరామంగా కొనసాగించి,ప్రజలకు డబ్బులు అందుబాటులో ఉంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సంస్కారహీనుడు అబద్దాలకోరు ఎంపీ బండి సంజయ్

**- డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎంపీ బండి సంజయ్ సంస్కారహీనుడు అబద్దాలకోరు అని డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఒక ప్రకటనలో ఆయన తెలియజేస్తూ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన పాదయాత్రలో భాగంగా నిన్న కోహెడ మండలంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు గ్రామీణ ఉపాధి హామీ పథకానికి డబ్బులు ఇచ్చారా, మరుగుదొడ్లు కట్టించారా, రేషన్ బియ్యం ఉచితంగా ఇచ్చారా, అని అవివేకిగా మాట్లాడిన బండి సంజయ్ కుమార్ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అని తెలుసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు.పొన్నం ప్రభాకర్ ని, వారి తల్లిని ఉద్దేశించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల తాను ఎంతటి సంస్కారహీనుడో అర్థమవుతుందని అన్నారు. అయోధ్య రామాలయం గురించి గానీ రాముడు అయోధ్యలో పుట్టిన విషయం గురించి గానీ పొన్నం ప్రభాకర్ లేదా ఇతర కాంగ్రెస్ నేతలు ఎవరు ఏనాడూ ప్రశ్నించలేదు అలాగే రామాలయ నిర్మాణం కోసం చందాలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఉన్నారన్న వాస్తవాలను బండి సంజయ్, ఆ పార్టీ నేతలు తెలుసుకోవాలని అన్నారు.యం.పి బండి సంజయ్ ప్రజలలో తన ఉనికిని చాటుకునే ప్రయత్నంలో భాగంగానే అబద్దాలను అనవసరంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆపాదించి తప్పు మీద తప్పు చేస్తున్నారని అన్నారు. సుస్థిరమైన పరిపాలన అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే ఎంపీ బండి సంజయ్ మాత్రం పార్లమెంటు ఎన్నికల ముందు ప్రజల ముందుకు వచ్చి చేసింది చెప్పుకోవడానికి ఏమీ లేక అసంబద్ధమైన సంస్కారహీనమైన మాటలు మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడు.. ఈ విధమైన బండి సంజయ్ వైఖరిని జిల్లా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి అభివృద్ధి నిరోధకుడు సంస్కారహీనుడు దివాలా కోరు బండి సంజయ్ గ్రామాలకు వస్తే తరిమికొట్టాలని, చెప్పుల దండలతో స్వాగతించాలని కాంగ్రెస్ శ్రేణులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నామని అన్నారు.

# సాక్షాదారాలను పకడ్బందిగా సేకరించి నేరస్థులకు శిక్ష పడేలా చూడాలి

**- ప్రతి కేసు లో అధికారుల పర్యవేక్షణ అవసరం** **- ఆర్గనైజ్డ్ క్రైమ్ లు చేసే వారిపై ప్రత్యేక నిఘా** **- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు**



**సూర్య-గోదావరిఖని:**

అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రియ పరిశోధన ల ద్వారా సాక్షాదారాలను పకడ్బందీగా సేకరించి ఆయా కేసుల్లో నేరస్థులకు శిక్ష పడేలా చూడాలి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులకు ఇక్కడి పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు మంగళవారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని డీసీపీ లు, ఏసీపీ లు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరెట్ లో యూఐ కేసులు, గ్రేవ్ యూఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ యూఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోక్సో కేసుల పరిష్కారం, నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాల చట్టానికి సంబంధించిన కేసుల, నేషనల్, తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్, మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై సమీక్షా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలని అధికారులకు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రియ ఆధారాలతో దర్యాప్తు చేయాలని, అప్పుడే చట్టపరిధిలో నిందితులకు కఠినమైన శిక్షలు పడుతాయని వివరించారు. ఫోరెన్సిక్ సైన్స్, శాస్త్రీయ ఆధారాలు, కేసుపై సమగ్రమైన పూర్తి అవగాహన తో నేర పరిశోధనలు చేయాలని, ఇన్వెస్టిగేషన్ లో అలసత్వం ప్రదర్శించకుండా పారదర్శకంగా విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేలా చూడాలని వివరించారు. ప్రోయాక్టివ్ పోలీసింగ్ ద్వారా నేర కార్యకలాపాలను నిరోధించే అవకాశం ఉంటుందని, ఎన్నికల సమయంలో నమోదైన కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసులు ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి విధులు నిర్వహించాలని, ఎన్నికల్లో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని చెప్పారు. పిడిఎస్ రైస్, అక్రమ మద్యం, గంజాయి ఇతర ఆర్గనైజ్డ్ క్రైమ్ లు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, పోలీస్ స్టేషన్ ల వారిగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ, అమ్మేవారు, తాగే వారి జాబితా, గుడుంబా తయారు చేసేవారు, అమ్మే వారు, గుడుంబా తయారికి వాడె బెల్లం అమ్మేవారు, రవాణా చేసే వారి జాబితా సిద్దం చేసుకోవాలని సిపి అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎప్పటికపుడు స్టేషన్ హౌస్ అధికారి వారి పరిధిలో ఏం జరుగుతుంది అనే సమాచారం వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలని, ఏదైనా సమస్య వస్తే వెంటనే ఆ సమస్యను పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలని చెప్పారు. సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఉంచాలని, పొలిటికల్ వైలెన్స్, దాదులు, లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో లు వైరల్ చేసే విషయాలు, అసత్య ప్రచారాలు, వ్యక్తిగత, మతపరమైన విద్వేషాలు కలిగించి, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే విధంగా సోషల్ మీడియా లో పోస్ట్ లు పెడితే చట్టపరమైన కఠిన పరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో సమాచార వ్యవస్థ ను పటిష్టం చేసుకోవాలని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతలపై ప్రత్యేక నిఘా, ప్రభావిత గ్రామలని సందర్శించడం, సరిహద్దు ప్రాంత అధికారులతో సమన్వయం చేస్తూ నిఘా ఉంచాలని, ఫెర్రీ పాయింట్స్ పై నిఘా ఉంచాలని, కూబింగ్ ఆపరేషన్స్ నిర్వహణ, ఆకస్మిక తనిఖీ లు, నాఖ బందీలు, ఏరియా డామినేషన్, ఆర్.ఓ.పి లు నిర్వహిస్తూ మావోయిస్టు సానుభూతిపరులు మిలిటెంట్లకి కౌన్సిలింగ్ చేస్తూనే వారి కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఇంకా ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, గోదావరిఖని ఏసిపి ఏం.రమేష్, పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి ఎస్.వి.రాఘువేంద్రరావు, సిసిఎస్ ఏసిపి భోజ రాజు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు తోపాటు సీఐ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.



# మంత్రి పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన సంస్కార హీనుడు ఎంపి

## - కరీంనగర్ ఎంపి సంజయ్ పై మండల కాంగ్రేస్ నాయకుల ద్వజం

**సూర్య - కథలాపూర్**

రాష్ట్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన సంస్కార హీనుడు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అని మండల కాంగ్రేస్నాయకులు మండిపడ్డారు. పోలీస్ స్టేషన్లో ఎంపి పై పిర్యాదు చేసిన ఆనంతరం విలేకరులతో మాట్లాడారు. మతం పేరు సెంటిమెంట్ ను వాడుకుని గెలిచిన మీరు గడచిన ఐదేళ్లలో కరీంనగర్ నియోజకవర్గానికి ఏమి చేశారని ప్రశ్నించారు.ఎపుడు మాట్లాడిన మతం గురించి మాట్లాడడం తప్ప అభివృద్ధి గురించి మాట్లాడిన దాఖాలాలు లేవని ఎద్దెవా చేశారు. మతం పేరుతో అమాయక యువకులను తన మాటలతో రెచ్చగొట్టడం ఒక్కటే తెలుసని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ఉండి గతంలో మా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎంతో కష్టపడ్డారని,పార్లమెంటులో తెలంగాణ



కోసం కొట్లాడి పెప్పర్ స్ప్రే దాడిని సైతం తట్టుకొని తెలంగాణ బిల్లు పాస్ అయ్యేలా చేసిన ఘనుడని అన్నారు.అట్లాంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే మీరు సంస్కారహీనులని తెలుస్తుంది అన్నారు. మతంను అడ్డం పెట్టుకొని రాజకీయం చేసే మీలాంటి దుష్టులను ప్రతి ఒక్క ఓటరు రాముడు అవతారం ఎత్తి రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్తారని హెచ్చరిం చారు. ఇకనైనా ఇలాంటి భాషను మానుకొని పద్ధతిగా మాట్లాడడం నేర్చుకోవాలని హితావు పలికారు.బేషరతుగా మంత్రి పొన్నంకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ,మండల అధ్యక్షులు కాయితీ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్,పీసీసీ కార్యవర్గ సభ్యులు తోట్ల అంజయ్య, వెలిచాల సత్యనారాయణ, అల్లూరి దేవరెడ్డి, వెగ్యా రపు శ్రీహరి, పుంద్ర నారాయణ రెడ్డి, గోపిడి ధనంజయ్ రెడ్డి, కల్లెడ గంగాధర్, జవ్వాజి ఆదిరెడ్డి తీపిరెడ్డి ఆనంతరెడ్డి, జవ్వాజి రవి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు వంశీ కాశవత్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి చౌదరి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఆకుల సంతోష్,అల్లకొండ లింగం గౌడ్, ఊరుమాండ్ల కృష్ణమచారి, మోహన్, రాధాకృష్ణ, లావుడ్యా రాజేష్,న్యావానంది శేఖర్, పంజల సత్యనారాయణ ,ముదం శేఖర్, పాల నవీన్, నక్క నర్సయ్య, ముద్దర కొళ అనిల్,తలారి మోహన్, కూన అశోక్, తీగల మధు, ఎండి కైఫ్, అల్లకొండ శ్రీకాంత్, మాల్యాల రాము, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



మహాలక్ష్మి, గృహ జ్యోతి పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడం పట్ల మంగళవారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం మహాలక్ష్మి పథకం ద్వారా 500 లకే గ్యాస్ మరియు గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను అందిస్తామని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఇప్పటి వరకు నాలుగు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని, అదే విధంగా మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా మిగతా పథకాలు కూడా ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, మండల అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలేటి సుశీల, సొల్లు సునిత, మల్లీశ్వరి, కడారి తిరుమల, లక్ష్మి, రాధ, కరీమా, మంజుల తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి కిరణ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొల్లు బాబు, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్ర రవీందర్, మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఎండి. అఫ్సర్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ మిడిదొడ్డి రాజు, ఎస్సి సెల్ జిల్లా మాజీ కార్యదర్శి ఎర్ర రమేష్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, సమ్మెట సంపత్, కుడికాల శ్రీనివాస్, ఎండి ఖాలిద్ హుస్సేన్, ఏంఎ అలీం, మిడిదొడ్డి అమర్, తిరుపతి, రమేష్, ఉప్ప శ్రీనివాస్, ఎండి తౌసిఫ్, గంట కిరణ్ రెడ్డి, కుమార్, అన్నమోరె తిరుపతి, ఎండి. ఆశు, ఎండి. రియాజ్, ఎండి. సాధిక్, కెఆర్ బిక్షపతి, విల్సన్, రాజమౌళి, ఎర్రబొజ్జు నారాయణ, నర్సింగ్, కడారి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలపై విద్యార్థులు ఆందోళన చెందవద్దు

### - పాడి ఉదయనందన్ రెడ్డి

**సూర్య, వీణవంక:**



వీణవంక మండల కేంద్రానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు నేటి నుండి మార్చి 19 వరకు పరీక్షలు జరుగుతున్నాయని, కావున విద్యార్థులు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని యుప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో ఇలాంటి ఎన్నో బోర్డు పరీక్షలు వస్తాయని, కావున ఒత్తిడిని విద్యార్థులు అధిగమించాలని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా మానసిక ఒత్తిడికి గురి అయితే టోల్ ఫ్రీ 14416 నెంబర్ కి ఫోన్ చేయండని, 24 గంటలు మీకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. వారు మీకు నూతన ఉత్తేజాన్ని పొందడానికి సలహాలు, సూచనలు ఇస్తారని, మీకు ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. సంవత్సరం పాటు ఎదురుచూస్తున్న పరీక్షలు వచ్చాయని, ఇదంతా సంతోషంగా జరుపుకునే పండుగ లాంటిదని మీరు భావించాలని అన్నారు. పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆత్మవిశ్వాసం పెంచుకోండని, వ్యూహాత్మక ప్రణాళికను అనుసరించి పేపర్ ప్రజెంటేషన్ ఇవ్వండని అన్నారు.



## ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి.

### - సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జవ్వాజి విమల

**సూర్య,కోనరావుపేట**

ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జవ్వాజి విమల అన్నారు.మంగళవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు సరైన వేతనం అందించాలని డిమాండ్ చేశారు.కూలీలకు పనిముట్లు లేక, పని ప్రాంతంలో త్రాగునీటి వసతి, విశ్రాంతి కోసం టెంట్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కూలీలు పాల్గొన్నారు.

## కాలనీలో కుక్కల,కోతుల బెడద తొలగించాలి

### - మున్సిపల్ చైర్మన్ కు కాలనీవాసులు వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలో గత కొన్ని రోజులుగా పారిశుధ్య వాహనాలు తిరగక పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని, అలాగే కాలనీలలో కుక్కలు,కోతుల అధికంగా ఉందని వాటిని నిరోధించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ లకు బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్ వినతి పత్రం అందజేశారు.కోతులు ఇండ్ల పైన, వాహనాల పైన చేరి ఇబ్బందులకు గురి చేసన్నాయని,కుక్కల వల్ల పిల్లలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,వాటి బాధ అధికంగా ఉన్నందున వీలైనంత త్వరగా చర్యలు చేపట్టి, ప్రజల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ కి వినతి పత్రం అందజేశారు.

## బండి సంజయ్ వెర్రి చేష్టలు మానుకో

**సూర్య జమ్మికుంట**



ఎంపీ బండి సంజయ్ తన వెర్రి చేష్టలు మానుకోవాలని జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండలం లో జరిగిన ప్రజాహిత యాత్రలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బండి సంజయ్ అవివేకానికి నిదర్శనం అన్నారు వ్యక్తి గత దూషణలతో పాటు మహిళలను కించ పరిచే విధంగా మాట్లాడటం బండి సంజయ్ వెర్రితనం.కేవలం దేవుని పేరు చెప్పుకొని హిందువులను రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకొంటున్నారని యం.పి గా ఉండి అబివృద్ధి చేసింది ఏమీ లేదని విమర్శించారు మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు పడతాయనే భ్రమలో ఉన్నారని ఈసారి కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు మంత్రి పొన్నం ప్రభాకర్ కి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేదంటే ప్రజాహిత యాత్రను అడ్డుకుంటామని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన కసుభోజుల వెంకన్న హెచ్చరించారు.



## బండి సంజయ్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**సూర్య, ఇల్లందకుంట**

సోమవారం ప్రజాహిత యాత్రలో రవాణా, బీసీ సంక్షేమ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో మంగళవారం బండి సంజయ్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు అన్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పార్లమెంట్లో ఎన్నడైన బీసీల గురించి మాట్లాడిన ముఖమేనా నిది అని, రెచ్చగొట్టే మాటలు తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోని రాజకీయ అవగాహన లేని మూరు?నివి నువ్వా పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడేది అని బండి సంజయ్ సంజయ్ పై ధ్వజమెత్తారు. అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానాన్ని ప్రవేశపెట్టేలా కృషి చేసిన గౌరవ బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేరు తీసే అర్హత లేని బీసీ వ్యతిరేకివి నువ్వు అని విమర్శించారు. హిందువుల మనోభావాలను నీ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటూ మతం ముసుగులో దేవుడే నిన్ను అసహ్యించుకునేలా ప్రవర్తిస్తున్నావన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రతి మహిళ, తల్లిని గౌరవించే ప్రతి ఒక్కరూ,నిన్ను ఓడించి తీరుతారన్నారు. అనంతరం బండి సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండలంలోని 18 గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## దళిత బంధు రెండో విడత నిధులు విడుదల కోసం వినతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత కు ధర్మసమాజ్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించి దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ శ్రీకాంత్, నాయకులు రాకేష్, రాజు, శ్రీనివాస్, రాకేష్, సదానందం, అశోక్, శ్రీనివాస్, సందీప్, అభిలాష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక:**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల బూదమ్మ ఇటివల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు బూదమ్మ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో శీలం సురేందర్ రెడ్డి, ఉయ్యాల చంద్రమౌళి, ఉయ్యాల సంపత్, మండల అనిల్ కుమార్ రెడ్డి, తాటికంటి తిరుపతి, గిరవేన మహేందర్, మాడుగురి నరసింహారెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, ఉయ్యాల బిక్షపతి, రాచర్ల శివ, మద్ది అజయ్, మురహరి అజయ్ పాల్గొన్నారు.

## జైపూర్ ఏసీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ ఏసీపీ ఆరె.వెంకటేశ్వర్లు ను రామగిరి కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మహేశ్వర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్ అధ్యక్షుడు కండె పోశం, పన్నూరు ఎంపిటిసి కొప్పుల గణపతి, సుందిళ్ల గ్రామశాఖ అధ్యక్షుడు జనగామ కృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాహిద్, తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ అరచేతిలో విశ్వవిజ్ఞానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఆధునిక కాలంలో మనకు కావలసిన సమాచారం మొబైల్ ఫోన్ ద్వారా అర సెకనులో పొందవచ్చని, ప్రస్తుతం మొబైల్ ఫోన్లలో వివిధ రకాల అప్లికేషన్స్ ద్వారా మనకు కావలసిన సమాచారాన్ని పొంది క్రోడీకరించుకోవచ్చని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భౌతిక శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ జి. మనోజ్ కుమార్ అన్నారు. మంగళవారం కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సింగాపూర్ లో డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్ అధ్యక్షతన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఆర్సి 22, పాపులర్ సైన్స్ క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ సైన్స్ డే లో ముఖ్యఅతిథిగా ఉపన్యసించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్ చేసిన కాంతి ప్రయోగాలకు సైన్స్ విభాగంలో నోబెల్ బహుమతి వచ్చిందని అందుకు గుర్తింపుగా మనం ప్రతి సంవత్సరము నేషనల్ సైన్స్ డే నిర్వహిస్తున్నామని అన్నారు. కాంతి గురించి చదవడం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని , సివి రామన్ పరిశోధనలు కొత్త కొత్త రూపంలో



ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో మనం పరిశోధనలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ సహాయంతో ఎన్నో ఉపయోగకర పరిశోధనా ఫలితాలను పొందుతున్నామని అన్నారు. ఇందులో భాగంగా మనము ప్లాస్టిక్ వ్యర్థాలను స్పెక్ట్రోస్కోపీ ఆర్టీసీ ఇంటెలిజెన్సీ సహాయంతో వేరువేరుగా విభజించి రీసైకిల్ చేస్తున్నామని, అత్యంత హానికర ప్లాస్టిక్ ను వేరు చేయగలుగుతున్నామని అన్నారు. ఆహార పదార్థాల వర్గీకరణ, వాటి యొక్క నాణ్యత, లోహములను వాటి యొక్క నాణ్యతలను గుర్తించుటకు మనము స్పెక్ట్రోస్కోపీ ఉపయోగిస్తున్నామని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ కేంద్ర ప్రభుత్వము ఈ సంవత్సరం నిర్వహించే సైన్స్ డే కు " ఇండి జీనియస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్" అనే థీం ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, విద్యార్థి సైన్స్ ద్వారా నేర్చుకున్న విజ్ఞానాన్ని ఒక పరికరం రూపంలో ప్రజలకు అందజేయాలని ఉపదేశించారు. కళాశాల హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగ అధిపతి నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఆఫ్ ఐఏపిటి డాక్టర్ వి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ తరపున ఎన్నో శాస్త్రీయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు, అధ్యాపకులకు వివిధ కార్యక్రమాలు చేస్తున్నామని, విద్యార్థులలో, అధ్యాపకులలో శాస్త్రీయ పరిశోధనలకు ఉపయోగపడే విధముగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి, డీన్ డాక్టర్ ఎంవి సతీష్ కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి. మల్లయ్య, నేషనల్ సైన్స్ డే సమన్వయకర్త డాక్టర్ రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ ఏ. రమణి కుమారి, డాక్టర్ కే. మధులత, మహేందర్ రావు, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 28వ తేదీ బుధవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హుజురాబాద్ పట్టణంలో నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. హుజురాబాద్ పట్టణంలో 897 ఇంటర్ విద్యార్థుల కోసం మూడు సెంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 309 మంది, కేసీ క్యాంపు లోని మైనార్టీ కళాశాలలో 249 మంది, పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో 339 మంది విద్యార్థులకు కేటాయించారు. కాగా జూనియర్ కళాశాల సిఎస్ గా నిర్మల, మైనార్టీ కళాశాల సిఎస్ గా కుమారస్వామి, కాకతీయ కళాశాల సిఎస్ గా వేణుమాధవ్ లను విద్యాశాఖ అధికారులు నియమించారు. సకాలంలో పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని వారు కోరారు.

## కుక్కల దాడి...చికిత్సకు రెండు లక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ జోన్-1 ప్రాంతంలోని కృష్ణ నగర్ లో మహావీర్(2) అనే చిన్నారి చికిత్సకు సుమారు రెండు లక్షలకు పైబడి ఖర్చు అవుతున్నట్లు తెలిసింది. గత రెండు రోజుల క్రితం ఇంట్లో వున్న ఈ చిన్నారి పై కుక్కలు దాడి చేసిన విషయం విదితమే. కుక్కలు చిన్నారి తల, ముఖంపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో ఈ చిన్నారి చికిత్స పొందుతున్నాడు. ప్లాస్టిక్ సర్జరీ, ఇతర వైద్య ఖర్చులకు రూ.రెండు లక్షలు ఖర్చు అవుతున్నట్లు తెలిసింది.

## బండి సంజయ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**మేడిపల్లి/భీమారం**

ప్రజాహిత యాత్రలో భాగంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ రవాణా శాఖ,బీసీ సక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను వ్యక్తి గతంగా అమ్మను సంబోధిస్తూ దూషణలు చేసినందుకు బండి సంజయ్ పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజు మేడిపల్లి, భీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంటు లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు స్థానిక మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మేడిపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్,మండల అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ లు మార్గం నర్సారెడ్డి,కుంట శంకర్ గౌడ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్,మండల జనరల్ కార్యదర్శి దనుషెట్టి రాజన్న, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి స్వామి గౌడ్, ఎస్ సీ సెల్ ప్రెసిడెంట్ మయదరి లాజర్,మైనార్టీ సెల్ ఎండీ అన్వర్, సీనియర్ నాయకులు దాసరి శంకర్, ఊరుమడ్లా నర్సయ్య,ఎండీ సయ్యద్,ముస్కెం జలంధర్ గౌడ్,నారాయణ గౌడ్, కృష్ణ గౌడ్,నాగరాజు,కంటే పోచయ్య,రాజేష్,యుసుభ్, ఎడ్ల నర్సయ్య, లాచ్చా నాయక్,చెక్కపేల్లి శంకర్,సంజీవ్,బొమ్మెన ప్రశాంత్ లు పాల్గొన్నారు.





## ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు, అనంతరం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ ఖబర్దార్ అంటూ మండిపడ్డారు, మా నాయకుడు మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య, ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, మహమ్మద్ ఇసాముద్దీన్, మహమ్మద్ జాకీరుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు ములంగూరి సదానందం, వెంగళ శ్రీనివాస్, రాజిరెడ్డి, నాంపల్లి తిరుపతి భూమ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు,

## వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**సూర్య శంకరపట్నం**

మండల పరిధిలోని మొలంగూర్ గ్రామంలో మంగళవారం నాడు వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో పాడి పంటలు చల్లగా ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలిగి ఉండాలని ఆయన వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొప్పగొని బసవయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేరేల్ల సంతోష్ కుమార్దేవాలయ చైర్మన్ పుల్లురి వీరేశం, ధర్మకర్త మోరె శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆలయ పూజారులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## కళా రంగంలో రాణించిన విద్యార్థులకు సన్మానం.

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణ కేంద్రంలో భీమన్న ఉత్సవాలలో భాగంగా నిర్వహించబడిన సాంస్కృతిక పోటీలలో నృత్యం విభాగంలో రాయికల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. నృత్య విభాగంలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థినిలు పెండేల రోషిని,శ్రీలత,స్నేహ,అశ్రిత, పల్లవి,మధురిమ,మాధవిలను ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉధ్యాయములు పొన్నం రమేష్, రవీందర్, మల్లేశం, గంగ జమున,సత్యనారాయణ,జ్యోతి,వనజ, నాగరాజు, శ్రావణ్ కుమార్,సుజాత తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య శంకరపట్నం**

గృహజ్యోతి 2 యూనిట్లు, మహాలక్ష్మి, 500 లకు గ్యాస్ సిలిండర్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినందుకు గాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్నా పద్మ, ఆధ్వర్యంలో మండల మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకంలో పాల్గొన్నారు,

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ వ్యక్తి అక్కడికక్కడే మృతి..

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండల కేంద్రంలోని వేములవాడ రోడ్డులో పెట్రోల్ బంకు ముందు దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం మంగళవారం చోటు చేసుకుంది. లారీ ద్విచక్ర వాహనన్ని ఢీకొట్టడంతో గంగాధర మండలం పిట్టలపల్లి గ్రామానికి చెందిన గోధలా కమలాకర్ అనే వ్యక్తి తల పగిలి మెదడు పూర్తిగా బయటకు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు, మృతుడు వేములవాడలోని కోర్టులో ఫెషీ ఉండటంతో హాజరు కావడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఇట్టి సంఘటన చోటు చేసుకుంది. ఘటన స్థలం వద్ద మృతుని కుటుంబ సభ్యులు రోధించిన తీరు ఎంతోమందిని కలిసి వేసింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు..

## దళిత బంధు లబ్ధిదారుల అరెస్టు ఖండిస్తున్నాం

**- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు**

**సూర్య, వీణవంక**



దళిత బంధు లబ్ధిదారులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అంతడుపుల సంపత్ మాదిగ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ విడత దళిత బంధు రాని హుజురాబాద్ నియోజకవర్గంకు చెందిన లబ్ధిదారులు ప్రజావాణిలో శాంతియుతంగా తమ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కి ఇవ్వడానికి వెళితే కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల్ని పోలీస్ స్టేషన్ లో అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు. దళిత బంధు రెండో విడత డబ్బులను వెంటనే విడుదల చేయాలని, లేనియెడల రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు.

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలానికి వివిధ అభివృద్ధి పనులకు ఎస్ డి ఎఫ్ ద్వారా 79 లక్షలు మంజూరు అయ్యాయని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లను కచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన సాగిస్తున్నదని తెలిపారు. మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య వేములవాడ**



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు కండిస్తూ కాంగ్రెస్ నాయకులు దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. మంగళ వారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బండి సంజయ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బండి సంజయ్ వెంటనే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య,పులి రాంబాబు,పుల్కం రాజు, సగ్గు పద్మ,బొజ్జ భారతి, వస్తాద్ కృష్ణ,అక్కేనపల్లి నరేష్,లింగంపల్లి కిరణ్, కూరగాయల శ్రీశైలం, గంజి జైపాల్, తదితరులు ఉన్నారు.

